# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 15, మార్చి 2025 16 పేజీలు


## వైభవంగా శ్రీ యోగా నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవం



16లో..



## ఇంటికే రాములోరి..

# తలంబ్రాలు




2లో..

ప్రారంభమైన బుకింగ్

ఆర్టీసీ కార్గో ద్వారా ఇళ్లకు చేరనున్న తలంబ్రాలు

ఏప్రిల్ 6న శ్రీరామనవమి



**ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో :** ఆదాయాన్ని పెంచుకునేందుకు తెలంగాణ ఆర్టీసీ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. ఇప్పటికే పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ఆదాయం పెంపుపై దృష్టి సారించింది. వివిధ రకాల బస్సులను ప్రవేశపెట్టి ఆదాయ మార్గాలను పెంచుకుంటుంది. ఈ క్రమంలోనే ఆర్టీసీ కార్గో ద్వారా కూడా వివిధ రకాల వస్తువులను ఆయా ప్రాంతాలకు చేరుస్తూ ఆదాయాలను పెంచుకుంటుంది. ఈ క్రమంలోనే కార్గో లాజిస్టిక్స్ సేవల ద్వారా ఎంతోమంది ప్రయోజనం పొందుతున్నారు. ఏప్రిల్ 6న భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. చైత్ర శుద్ధ నవమి రోజున సీతారాముల కళ్యాణం పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో అత్యంత వైభవంగా కన్నుల విందుగా నిర్వహిస్తారు.

ప్రభుత్వం తరఫున కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలను..

వివరాలు 8లో..



## అపరశబరిమలై.. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో...

## అంగరంగ వైభవంగా వార్షికోత్సవ పూజలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపర శబరిమలైగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి అయ్యప్ప జన్మనక్షత్రం ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని, 26వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆనాడు ప్రజలు, భక్తులు ఇచ్చిన 2కోట్ల రూపాయల విరాళాలతో ఈహలోక వైకుంఠంగా, సర్వదేవత మూర్తుల నిలయంగా రూపుదిద్దుకున్న జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం, రాష్ట్రంలో అనేక అయ్యప్పస్వామి ఆలయాల నిర్మాణానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి ఆలయాన్ని గత నెల రోజులుగా శుద్ధి చేసి, సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ నారయణ మిశ్రాల ఆధ్వర్యంలో ఉదయం 5.30 ని॥లకు మొదలైన ప్రత్యేక పూజ కార్యక్రమాలు రాత్రి మహాపడిపూజ కార్యక్రమం ముగిసాయి. తొలుత సుప్రభాత సేవ, గణపతిపూజ, రక్షబంధనం, మండపారాదన, అష్టోత్తర (108) కలశాలతో ప్రత్యేక పూజ, గణపతిహోమం, నవగ్రహ రుద్ర, మూలమంత్ర హోమం, జయాదిహోమం, బలిహారణ, మహాపుర్ణాహుతి, నవవిద అభిషేకాలు, అష్టదశ, అష్టోత్తర కలశ ఘటాభిషేకములు, హారతి, మంత్రపుష్పములు, శాస్త్రోకంగా కన్నుల పండుగగా నిర్వహించారు.

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో

# హోలీ సంబరాలు



8లో..

### జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్‌కు

### హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగుల

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లత పలువురు ఉద్యోగ సంఘాల నాయకుల జిల్లా అధికారులతో ఘనంగాహోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు వేడుకల్లో కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ ఉత్సవంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత , పలు యూనియన్ సంఘాల సభ్యులు, రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొన్నారు వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దారు. రంగుల హోలీ సంబరాల్లో అందరూ భాగస్వాములై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

# గృహాలకే రాములోరి తలంబ్రాలు

మొదటి పేజి తరువాయి..

స్వామివారికి సమర్పించడం ఆనవాయితీ. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి భగవంతుడు కృపకు పాత్రులు అవుతారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాములోరి తలంబ్రాలను గృహాలకు పంపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. కార్గో ద్వారా గృహాలకు తలంబ్రాలను చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి. ఆయా బస్సు డిపో లో సంప్రదించాల్సిన నంబర్లు అధికారులు ప్రకటించారు. సదరు నంబర్లకు ఫోన్ చేసి తలంబ్రాలు విషయమై బుక్ చేసుకోవచ్చు. ఆర్టీసీ కార్గో ద్వారా తలంబ్రాలు పొందేందుకుగాను 151 రూపాయలు చెల్లించి సమీపంలోని కార్గో కార్యాలయం లో ఆన్లైన్ బుకింగ్ చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈనెల 12న బుకింగ్ ప్రారంభమైంది. ఏప్రిల్ 7 వరకు బుకింగ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత గృహాలకు కార్గో ద్వారా తలంబ్రాలు పంపిస్తారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంతోమంది భక్తులు భద్రాచలం సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు వెళ్తారు. వెళ్లలేని వారు స్వామివారి తలంబ్రాలను కార్గో ద్వారా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ డిపోల పరిధిలో అధికారులు ఇప్పటికే బుకింగ్ ప్రారంభించారు. విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆయా డిపోల పరిధిలోని గ్రామాలకు సమాచారాన్ని చేరవేస్తున్నారు. శ్రీరామనవమి వేడుకలు దేశవ్యాప్తంగా అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రతి సంవత్సరము వినాయక చవితి తో పండగలు ప్రారంభమై శ్రీరామనవమితో ముగుస్తాయి. ప్రతి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం సర్వసాధారణం. పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం కూడా వెళ్లి సీతారాముల కళ్యాణాన్ని తిలకించే భక్తులు ఎంతోమంది ఉన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం ఆపండి

-భూపోరాట కమిటి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు జాతీయ రహదారి పక్కన సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపి వేయాలని నర్సంపేట భూ పోరాట కమిటి నాయకులు మంద ప్రకాష్‌బాబు, వేల్పుగొడ రాజు, గణిపాక సంజీవ, ఈదుల స్వామి, మాదాసి కృష్ణ, బొచ్చు భాస్కర్‌లు స్థానిక తహసీల్దార్ రాజేష్‌కు గురువారం వినతిపత్రం అందంచారు. ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే నెంబర్ 261లో గతంలో కొంతమంది అక్రమ నిర్మాణాలు ప్రయత్నం చేపట్టక 2010 నుంచి 2016 వరకు రాంనగర్ కాలనికి చెందిన దళితులు 4.06 విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు గుడిసెలు వేశామన్నారు. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికి స్థలాలు ఇస్తామని నాడు అధికారులు హామి ఇచ్చారన్నారు. ఇట్టి భూ పోరాటంలో దళితులపై కేసులు పెట్టగా జైలు జీవితం కూడా అనుభవించామన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నాటి కలెక్టర్‌ను కొరగా 2011లో స్పోషల్ డిప్యూటి కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించి హద్దులు పాతారు. కొంత కాలం తర్వాత ఇట్టి సర్వే భూములను కొంత మంది ఆక్రమణ దారులు తొలగించి ఆక్రమించారన్నారు. దీనిపై అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేశామన్నారు. గత రెండు రోజుల నుంచి బానోతు లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి వ్యాపార సముదాయాన్ని నిర్మాణం చేస్తున్నారు. ఈ సర్వే నెంబర్‌లో 30 ఏళ్ల క్రితం డిపిసిఎల్ కంపెనికి చెందిన పెట్రోల్ కంపెని కోసం 11గుంటల స్థలాన్ని రెవిన్యూ అధికారులు ఈజులుకు ఇవ్వడం జరిగిందన్నారు. పెట్రోల్ పంప్ మూత పడటంతో ఇట్టి భూమి కలిగానే ఉంటుంది. ఈ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరారు.

## 24 గంటల్లో నిందితున్ని పట్టుకున్న చెన్నారావుపేట పోలీసులు

-సిబ్బందిని అభినందించిన ఏసిపి



**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త** చాకచక్యంతో చెన్నారావుపేట పోలీసులు నిందితున్ని 24గంటల్లోలోపు పట్టుకొని ఆదర్శనంగా నిలిచిన సంఘటన చెన్నారావుపేట మండలంలో శుక్రవారం నెలకొంది. మండలంలోని టేకులకుంట తండ గ్రామ శివారు ఇండ్య తండలో బుధవారం రాత్రి బోడ బుజ్జి అనే మహిళ హన్మకొండలోని తన కూతురి ఇంటికి వెళ్లిందన్నారు. ఇదే సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరపడ్డారన్నారు. ఇంట్లో ఉన్న 20తులాల వెండి, అరతులం బంగారపు కమ్మలు, నగదు రూపాయలు 70వేలు ఎత్తుకెళ్లారన్నారు. దీంతో బాధితురాలు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో కేసు నమోదు చేసిన ఎస్సై రాజేష్ రెడ్డి సిబ్బందితో విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో దొంగతనానికి పాల్పడిన నిందితున్ని సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కాగా దొంగను చాకచక్యంగా పట్టుకొని సమర్థవంతంగా పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌ను నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ శాలువ కప్పి అభినందించారు. ఇలానే పోలీసులు పనిచేస్తే నేరాలను నియంత్రించి పోలీస్ శాఖకు ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందన్నారు.

## విజ్‌డమ్ హైస్కూల్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో విజ్‌డమ్ హైస్కూల్‌లో చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ అధ్యక్షత వహించగా హన్మకొండ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్‌సింగ్ మాట్లాడుతూ వినియోగదారులకు తమకు కావలసిన వస్తువులను కొనే స్వేచ్ఛ ఉందని దానితోపాటు నాణ్యతను కూడా పొందవచ్చుని, ప్రతి వినియోగదారుడు 2019మార్చి 15 నుండి రక్షణ చట్టం ప్రకారం తమకు చెందిన హక్కులైన భద్రత హక్కు, సమాచారం హక్కు ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, వినియోగదారు విద్యను పొందే హక్కులను కలిగి ఉంటాడని వారు పేర్కొన్నారు. వినియోగదారుల మండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వినిమయం చేయబడే వస్తువు లేదా సేవలను పొందే వ్యక్తిని వినియోగదారుడంటారనిఇలాంటి వినియోగ దారులడు తాము కొంటున్న ప్రతి వస్తువును నిశితంగా పరిశీలించి వాటి నాణ్యతను పొందవచ్చుని, భారత వినియోగదారుల చట్టంలోని అంశా లను హక్కులను తెలసుకొని జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, వినియోగదారుల మండల హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రొషెసర్ రతన్ సింగ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్చంధ సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, రవీందర్‌లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలి సంబరాలు

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



హోలి మహోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ వ్యాప్తంగా ప్రజలు హోలి సంబరాల్లో మునిగి పోయారు. చిన్నా పెద్ద తేడా లేకుండా పలు రకాల రంగులను పూసుకొని సంతోషంగా ఆడుకున్నారు. హోలి ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తుందనే నేపథ్యంలో ప్రజలతో పాటు అధికారులు రాజకీయ నాయకులు, మహిళలు, యువకులు, ఎంతో సంబురంగా హోలి వేడుకలను నిర్వహించుకున్నారు. పట్టణంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు స్థానిక ఏసిపి కార్యాలయానికి పోయి సంబరాలు నిర్వహించుకున్నారు. యువకులు ప్రధాన రహదారిపై రంగులు రుద్దుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని 34 గ్రామల్లో చిన్న పెద్దలు తారతమ్యం లేకుండా హోలి సంబరాలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఉదయం లేచి కాలకృత్యాలు ముగించుకొని చిన్న పెద్దలు వివిధ రంగులు కలుపుకొని సీసాలలో పోసుకొని ఒకరిమీద ఒకరు అనురాగ ఆప్యాయతల మధ్య చల్లుకుంటారు.



## అయ్యప్ప స్వామి 26వ వసంతోత్సవం ప్రతిష్టాపన మహోత్సవం

**నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త** నర్సంపేట, డివిజన్లోని మొట్టమొదటి అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం చేసి శుక్రవారం నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26 సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి దేవాయలంలో గత 25 సంవత్సరాలు వేలాదిమంది అయ్యప్ప మాలధారణ ధరించి భక్తిశ్రద్ధలతో శబరిమలైకి వెళ్లి వస్తూ వారి యొక్క భక్తిని చాటుతూ వేలాదిమంది అయ్యప్ప స్వాములు నర్సంపేట పట్టణం నర్సంపేట డివిజన్లోని ఆరు మండలాల అయ్యప్ప స్వామి భక్తులు ఈ యొక్క దేవాలయం దర్శించుకొని వారి యొక్క భక్తిని ప్రతి సంవత్సరం మాలధారణతో చాటుతూ అయ్యప్ప స్వామి దీవెనలను పొందుచున్నారు. ఇలాగే రానున్న రోజుల్లో భారతదేశంలోని సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హిందూ ధర్మం కోసమై ప్రతి ఒక్కరు పాటుపడుతూ మన యొక్క పూర్వీకుల కలలు నెరవేరుస్తారని ఆశిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పంజాల వెంకట్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి లక్ష్మీనారాయణ, శ్రీ రామేశ్వరయ్య, దోమకుంట్ల సదానందం, చింతల కమలాకర్ రెడ్డి, సింగిరికొండ రవీందర్, సింగిరికొండ మాధవశంకర్, దొడ్డ రవీందర్, సైఫా సురేష్, దేవాలయం అయ్యగార్లు దేశిస్ మిశ్రా, ప్రణయ తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ స్పర్స్ యోజన పోస్టల్ స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

జాతీయ పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్స్ యోజన స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు స్పందన, మామిడాల యశ్వంత్, 7వ తరగతికి చెందిన ఆసద్, షహజాద్, కొప్పు యశ్వంత్, సుశాంత్, రాజు, భవ్యశ్రీ, రిషితలు జిల్లా స్థాయిలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రాజెక్టులను సమర్పించినందుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి నెలకు 500 రూపాయాల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు స్కాలర్షిప్ కింద అందించినట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ రావు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థుల ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్లకు ఎంపిక కావడం అభినందనీయమని, పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అపూర్వ ప్రతిభను చూపి స్కాలర్షిప్లకు ఎంపిక విద్యార్థులను సుచేందర్ రావు అభినందనలు తెలియజేశారు.

# అక్రమ రవాణాను అరికట్టలేని అధికారులు

ముత్తారంప్రభాతవార్త, ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామంలో అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన రైతు తీర్థాల కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాల్లో మట్టి తరలిస్తున్నప్పటికీ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తనకు ఇప్పలపల్లి శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో మట్టిని తీసేందుకు అనుమతి కావాలని మైనింగ్ ఏడిని కోరగా పర్మిషన్ తీసుకోవాలని లేదంటే మట్టి తీయరాదని అన్నారని తెలిపారు.100 డయల్ కు ఫోన్ చేసిన అధికారులు స్పందించడం లేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

# నీరా కేపును తాటి కార్పొరేషన్ కు కేటాయించడం పట్ల హర్షం

**ఓదెల ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి విలేకరులతో మాట్లాడుతూ నెక్లెస్ రోడ్ లో టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరా కేపును తాడి కార్పొరేషన్ కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని వివిధ గౌడ సంఘాలు 2023 సెప్టెంబర్ నుండి ఆందోళన చేపట్టి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందని నీరాకేఫ్ టూరిజం శాఖ పరిధిలో ఉండడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పలు మార్లు చర్చలు జరిపి నీరాకేఫ్ భవనం దాని పరిధిలో ఉన్న ఆస్తులను తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేస్తూ గురువారం ఇరు శాఖల మంత్రులు ఒప్పందాల పై సంతకాలు చేశారు ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీత ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది నీరా ప్రాజెక్టు భవిష్యత్తులో తాటి కార్పొరేషన్ ద్వారా నడిపించాలని దానికి సంబందించిన ఆస్తులను తాటి కార్పొరేషన్ కి బదలాయింపు చేయడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ అదేవిధంగా నీరా ప్రాజెక్టు తాటి కార్పొరేషన్ కు బదిలీకి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు కు మరియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు కు సంబంధిత అధికారులకు ఓదెల గౌడ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# వైభవంగా హోలీ వేడుకలు

**మంథని ప్రభాతవార్త:**



హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని పట్టణంలో శుక్రవారం యువకులు చిన్నారులు , మహిళలు, పెద్దలు సంతోషంగా హోలీ వేడుకలు నిర్వహిచుకున్నారు.. మహిళలు చిన్నారులు గుంపు గుంపులుగా హోలీ వేడుకలను సంతోషంగా నిర్వహించుకున్నారు పట్టణంలోని గాంధీ చౌక్ లో రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణంలోని పలు వీధుల్లో చిన్నారులు పెద్దలు మహిళలు సంతోషంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు.

## వేములవాడలో ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**





హోలీ వేడుకలు అనంతరం మద్యం సేవించి వాహనాలు నడపరాదని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు అన్నారు. శుక్రవారం సాయంత్రం తిప్పాపూర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయిన, వాహన అనుమతి పత్రాలు లేకపోయినా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో మద్యం త్రాగి వాహనాలు నడిపినటువంటి వాహనదారులకు చలాన్లు విధించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# లక్ష్మీపూర్ లో బస్ షెల్టర్ నిర్మాణానికి చెన్నూరు ఎమ్మెల్యే హామీ

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



మంథని మండలం లక్షీ      మ్రపురం గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మించాలని కోరుతూ విశాఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి గ్రామస్తులు అందించారు. ఒక కార్యక్రమానికి కార్యక్రమంలో పాల్గొనడానికి లక్షీ      మ్రపూర్ గ్రామానికి వచ్చిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక స్వామిని కలిసిన ఐ ఆర్ వి రాజు, పొన్నగంటి రమేష్ బస్సు షెల్టర్ కోసం వినితి పత్రం అందజేశారు వెంటనే స్పందించి బస్సు షెల్టర్ నిర్మాణం కోసం ఎస్టిమేట్ కాపీ వేసుకొని అందజేయవలసిందిగా ఎంఎల్ఏ తెలిపారు. తమ గ్రామానికి బస్సుల నిర్మాణానికి హామీ ఇచ్చిన వివేక్ వెంకట స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# లాడ్జిలపై పోలీసుల దాడులు

**-అక్షయ లాడ్జిలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తితో పాటు యజమానిపై కేసు నమోదు**

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**వేములవాడ సిఐ వీరప్రసాద్**

వేములవాడ ప్రభాతవా వేములవాడ పట్టణంలోని పలు లాడ్జిలపై పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు చేశారు దాడులలో అక్షయ లాడ్జిలో వ్యభిచార నడిపిస్తున్న వ్యక్తితో పాటు యజమాని పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని అక్షయ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. వసతి గదులు అద్దెకు ఇచ్చేముందు ఆధార్ కార్డులు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## నేరాలు-దారుణాలు

# దొంగతనం కేసులో నిందితునికి ఎనిమిది నెలల జైలు శిక్ష

**వేములవాడ ప్రభాతవార్త:**

రెండు దొంగతనం కేసులలో అరెస్ట్ అయిన నిందితునికి 8 నెలల కారాగాల శిక్ష వంద రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పు వెల్లడించారు. ఈ సందర్భంగా అప్పటన సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ నిర్మల్ పట్టణానికి చెందిన రాథోడ్, వేములవాడ పట్టణంలో సెల్ ఫోన్స్ దొంగతనానికి పాల్పడగా బాధితుల ఫిర్యాదు తో నిందితున్ని పట్టుకొని రిమాండ్ కు తరలించామన్నారు.

# లాడ్జిలపై పోలీసుల దాడులు

**-అక్షయ లాడ్జిలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తితో పాటు యజమానిపై కేసు నమోదు**

**-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**- వేములవాడ సిఐ వీరప్రసాద్**

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ పట్టణంలోని పలు లాడ్జిలపై పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు చేశారు దాడులలో అక్షయ లాడ్జిలో వ్యభిచార నడిపిస్తున్న వ్యక్తితో పాటు యజమాని పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని అక్షయ లాడ్జిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేసి ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. వసతి గదులు అద్దెకు ఇచ్చేముందు ఆధార్ కార్డులు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# వెల్దుర్తిలో హోలీ పండుగ పూట విషాదం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది వెల్దుర్తి భావోజిపల్లి శివార్లలో కెనాల్ లో హోలీ పండుగ ముగించుకుని ఎన్నాళ్లో మిత్రులతో కలిసి స్నానానికి వెళ్లిన సాగర్ గౌడ్ అనే వ్యక్తి గల్లంతయ్యాడు కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో సాగర్ గల్లంతు కాగా మిగితా స్నేహితులు ఒడ్డుకు చేరుకున్నారు సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాలించారు కొద్ది దూరం కొట్టుకుపోయి మృతిచెందగా మృతదేహాన్ని బయటకు తీయడం జరిగింది పూర్తి వివరాలు తెలియాల్సి న ఉంది.

# ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ రాజ్ కుమార్

**పినపాక, ప్రభాతవార్త:**

లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కారం చేసినందుకు గాను ఇ బయ్యారం ఎస్సై రాజకుమార్ కు,కోర్టు కానిస్టేబుల్ కిషోర్ కు ప్రభుత్వం తరఫున ఉత్తమ ప్రశంసా పత్రం లభించింది.ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఎస్ఐ రాజకుమార్, కానిస్టేబుల్ కిషోర్ అందుకున్నారు.అనంతరం ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ప్రజలు వివాదాలకు దూరంగా ఉంటూ స్నేహపూర్వక వాతారణంలో సమాజంలో జీవించాలని ఆయన కోరారు.ఉత్తమ ప్రశంసా పత్రంను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## విజ్డమ్ హైస్కూల్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో విజ్డమ్ హైస్కూల్‌లో చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ అధ్యక్షత వహించగా హన్మకొండ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్‌సింగ్ మాట్లాడుతూ వినియోగదారులకు తమకు కావలసిన వస్తువులను కొనే స్వేచ్ఛ ఉందని దానితోపాటు నాణ్యతను కూడా పొందవచ్చని, ప్రతి వినియోగదారుడు 2019మార్చి 15 నుండి రక్షణ చట్టం ప్రకారం తమకు చెందిన హక్కులైన భద్రత హక్కు, సమాచారం హక్కు ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, వినియోగదారు విద్యను పొందే హక్కులను కలిగి ఉంటాడని వారు పేర్కొన్నారు. వినియోగదారుల మండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వినిమయం చేయబడే వస్తువు లేదా సేవలను పొందే వ్యక్తిని వినియోగదారుడంటారనిఇలాంటి వినియోగ దారులడు తాము కొంటున్న ప్రతి వస్తువును నిశితంగా పరిశీలించి వాటి నాణ్యతను పొందవచ్చని, భారత వినియోగదారుల చట్టంలోని అంశా లను హక్కులను తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, వినియోగదారుల మండల హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, రవీందర్‌లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో నిందితున్ని పట్టుకున్న చెన్నారావుపేట పోలీసులు

-సిబ్బందిని అభినందించిన ఏసిపి



**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త** చాకచక్యంతో చెన్నారావుపేట పోలీసులు నిందితున్ని 24గంటల్లోలోపు పట్టుకొని ఆదర్శనంగా నిలిచిన సంఘటన చెన్నారావుపేట మండలంలో శుక్రవారం నెలకొంది. మండలంలోని టేకులకుంట తండ గ్రామ శివారు ఇండ్యి తండలో బుధవారం రాత్రి బోడ బుజ్జి అనే మహిళ హన్మకొండలోని తన కూతురి ఇంటికి వెళ్లిందన్నారు. ఇదే సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరపడ్డారన్నారు. ఇంట్లో ఉన్న 20తులాల వెండి, అరతులం బంగారపు కమ్మలు, నగదు రూపాయలు 70వేలు ఎత్తుకెళ్లారన్నారు. దీంతో బాధితురాలు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. దీంతో కేసు నమోదు చేసిన ఎస్సై రాజేష్ రెడ్డి సిబ్బందితో విచారణ వేగవంతం చేశారు. ఈ క్రమంలో దొంగతనానికి పాల్పడిన నిందితున్ని సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కాగా దొంగను చాకచక్యంగా పట్టుకొని సమర్థవంతంగా పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ విజయ్‌కుమార్‌ను నెక్కొండ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ శాలువ కప్పి అభినందించారు. ఇలానే పోలీసులు పనిచేస్తే నేరాలను నియంత్రించి పోలీస్ శాఖకు ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర ఆలయంలో డోలోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం సాయంత్రం డోలోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు వీర్నంది నరసింహాచారి ఆధ్వర్యంలో స్వామివారి కి ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూలతో అలంకరించి ఊయలలో ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పైడిపల్లి నర్సయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

అర్ధరాత్రి మెట్ పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీ. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.



**మెట్‌పల్లి క్రోరుట్ల, ప్రభాతవార్త:** పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహించాలని, రాత్రివేళల్లో గస్తీ తిరుగుతూ, అప్రమత్తంగా ఉండాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు. మెట్ పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను గురువారం అర్ధరాత్రి సమయంలో ఎస్ పి అశోక్



కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల, మెట్పల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి, అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో జీడీ బుక్‌ను పరిశీలించి, ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాత్రి డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ పి వెంట మెట్ పల్లి, కోరుట్ల ఎస్ ఐ లు కిరణ్ కుమార్, శ్రీకాంత్, రాంచంద్రం గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.




## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్



**కోరుట్ల, ప్రభాతవార్త** ..కోరుట్ల డిపో పరిధిలోని పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ సంద ర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లా డుతూ శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందన్నారు. కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు 8374534961 ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి సలహాలు సూచనలు సమస్యలను తెలపాలని డిపో మేనేజర్ కోరారు.

## అంబరాన్నంటిన హోలీ సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త





పాల్గున శుద్ధ, కాముని పౌర్ణిమ, హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో హోలీ వేడుకలు అంబ రాన్నంటాయి. పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీసాయిబాబా, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మహిళలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం, పద్మశాలీ సంఘంలో పోపా సంఘం, రైల్వే వాకర్స్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. గురువారం రాత్రి పిల్లలు, కాలనీవాసులు, కాలనీల కూడళ్ల వద్ద కామదహనం చేశారు. పట్టణంలో పిల్లలు, పెద్దలు ఆనందోత్సవాలు, కేరింతల నడుమ రంగులను చల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఏడు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకోగా పుడమి తల్లి రంగుల గంగతో తడిచి ముద్దయింది. చలికాలం పోయి వేసవి కాలం ప్రారంభమై వసంత ఋతువుకి ఆహ్వానం పలికే ఈ హోలీ పండుగను యువకులు పట్టణమంతా తిరుగుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు యువజన సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## కొనసాగుతున్న ఎమ్మార్పిఎస్ రిలే నిరాహార దీక్షలు

మర్రిగూడ,13మార్చి,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాదిగలకు 11శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీలను ఏబిసిలుగా కాకుండా ఏబిసిడిలుగా 4 గ్రూపులుగా వర్గీకరించాలని ,అలాగే వర్గీకరణ చట్టం అయ్యేవరకు గ్రూప్ 1, 2, 3 ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో రిలే మంద కృష్ణ మాదిగ ఆదేశాలమేరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కల్పించా లని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మర్రిగూడ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్‌మాదిగ, ఎమ్మార్పిఎస్ మాజీ మండల అధ్యక్షులు దామెర సత్తయ్య మాదిఆగ, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మైలారపు రాజు మాదిగ, యాచారం శివకుమార్ మాదిగ, కల కొండ నర్సింహమాదిగ, దాసరి ఇస్తారి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జగిత్యాల టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబరాలు

### జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం తరఫున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హోళీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గారిని మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్.లత గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు, జిల్లా ఉద్యోగులకు మరియు ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ పండగను సంతోషంగా గడిపాలని, వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రంగుల మయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి.వకీల్, కలెక్టరేట్ ఏఓ షాదాబ్ హకీమ్, టిజిఓ జిల్లా అధ్యక్షులు కందుకూరి రవి బాబు, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, తహసీల్దార్ లు విశ్వంబర్, రామ్మోహన్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, టీఎన్జీఓ నాయకులు మహమూద్, రవిందర్, రాజేందర్, రవి కుమార్, సుగుణాకర్, మధుకర్, రాజేశం, హరి ప్రసాద్, శ్యామ్, మమత, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో ఘనంగా హోళీ సంబరాలు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో పిల్లా పెద్ద యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హోళీ సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు. సంబరాలలో భాగంగా తుంగూరు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం పరిసరాలలో తుంగూరు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కోలాటం దాండియా ఆడుతూ ఒకరిపై ఒకరి రంగులు చల్లుకుంటూ భగవంతుని చేస్తూ కోలాటం, పాటలతో నృత్యాలతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపి హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నపిల్లలకు రాధాకృష్ణ వేషాధారణలో రంగుల హోళీ ఆటలలో ముంచేత్తుతో చూడముచ్చటగా కనువిప్పుగా హోళీ పండుగ సంబరాలు జరిపారు. ఆలయ అర్చకులు మధు కుమార్ ఆచార్యులు ఆర్గానిక్ రంగులను అందరికీ అందుబాటులో ఉండేలాగా ఏర్పాటు చేసి పండగను సంతోషంగా గడిపాలని, వారి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, రంగులమయం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు యువకులు పాత రమేష్, ఘర్షకుర్తి



రమేష్, శివతి రమేష్, ఆడెపు నరసయ్య, ఆడెపు రమేష్, కందుకూరి లక్ష మ్రన్, ఉయ్యాల స్వామి, కంది భీమన్న, బండారి రవి,మల్లేష్ తిరుపతి ,చారి, జలంధర్ మరియు వివిధ గ్రామాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ హోలీ సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ మరియు పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఘనంగా హులీ సమ్మేళనము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్‌కలెక్టర్ బి.ఎస్.లత ల ,ఆర్డీవో పి.మధుసూదన్ ,లను కలిసి వారికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ సిటీజేన్స్ కార్యాలయం ఆవరణలో హులీ సమ్మే ళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అంతరాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ కలిసి చేసుకునే సామూహిక వేడుక హులీ పండుగ అని అన్నారు. సాధారణ రోజుల్లో ఆర్థిక స్థాయిలు, హోదా ల వల్ల కలవని వారు కూడా కుల మతాల కతీతంగా హోలీ రోజున కలిసిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, సీనియర్ సిటీజేన్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్‌రావు, సత్య నారాయణ, పెన్షనర్స్, సీనియర్ సిటీజేన్స్ నాయకులు దేవేందర్ రావు, నారాయణ, కండ్లే గంగాధర్, దుబ్బేశం, పబ్బా శివా నందం, రాజ్ మోహన్, లక్షీ మ్రనారాయణ, ఒజ్జల బుచ్చిరెడ్డి, సౌదాల కమలాకర్, వెల్ముల ప్రభాకర్ రావు, స్వామి, దేవా రెడ్డి, ఎం.డి.యాకూబ్, కస్తూరి శ్రీమంజరి, విజయ లక్షి మ్ర, జలజ, బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్యులు సేంద్రీయ రంగులతో హోలీ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దరువు క్యాంపులో గల ఐఎంఏ భవనంలో శుక్రవారం వైద్యులు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు .జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ కుమార్ మాట్లాడుతూ హోలీ అనేది హిరణ్యకశ్యపుడు పై నరసింహుడి విజయం ద్వారా చెడుపై మంచి యొక్క విజయాన్ని సూచిస్తుందని,హోలీ అనేది వసంతపు రాకను, హరినామ స్మరణను సూచిస్తుందని మరియు హోలీ పండుగ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకోవడం వల్ల స్నేహ బంధాలు, ప్రేమ సౌభాగ్యాలు వెలువరిస్తాయని మన పురాణాలు చెప్తాయని పేర్కొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో దశమ బ్రహ్మోత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలోని అష్టలక్షి మ్ర దేవాలయం లో, దశమ వార్షికోత్స వ వేడుకలలో భాగంగా 5వ రోజు సుప్రభాతం, సేవ కాలం, పంచహారతి, నిత్య హోమం, సామూహిక కుంకుమ పూజలు, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం జీయర్ స్వామి ఆశ్రమం నుండి వచ్చిన వంశీకృష్ణమాచార్య బృందం , మరియు ఆలయ అర్చకులు రమేష్ పాండే ఘనంగా నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు డాక్టర్ గరి పల్లి శశి కుమార్, డాక్టర్ వందన, శ్రీ వన్స్, శ్రీ నికేత్, శ్వేత, గరి పెల్లి, శ మంత, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, భక్తులు మాతలు పాల్గొన్నారు.

## రోడ్డుపై మురికి నీరు - ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని గోవింద పల్లె ఆరో వార్డులో మురికి నీరు రోడ్ పైకి రావడం తో కాలనీ వసూలు ఇబ్బందులు పడు తున్నార. ఈ సందర్బంగా కాలనీ వాసులు మాట్లడూ అరవార్డు గోవింద పల్లె సాయిబాబా గుడి ఎదురుగా ప్రాంతంలో చాలా రోజుల నుండి డ్రైనేజీ నిర్మించడం లేదని డ్రైనేజీ లేకపోవడం చేత ఈ ప్రాంతం లోనీ నివాసాల గుండా వచ్చే మురికి నీరు రోడ్డుపైకి రావడం రోడ్డు వెంట వెళ్లే పాదాచార్యులు వాహనదారులు స్కూలుకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా రోడ్డు ప్రమాదాల కు గురవుతున్నారని పేర్కొన్నారుమున్సిపల్ అధికారులు నిరక్ష్య ్యం వల్లనే మురికి నీరు రోడ్ పై కి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మించి రోడ్ పైకి మురికి నీరు రాకుండా చూడాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి డీ64 ఎస్సారెస్పీ కెనాల్ లో వెల్దుర్తి గ్రామానికి చెందిన సాగర్ గౌడ్ అనే యువకుడు స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రమాధానికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ ఎ యం సి ఛైర్మెన్ కోలుగురి దామోదర్ రావు మాజీ సర్పంచ్ ప్రకాష్ శేఖర్ గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు

## వీర్నపల్లిలో హోలీ పండుగ సంబరాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాలు చిన్న పెద్ద ప్రతి ఒక్కరు శుక్రవారం ఆటపాటలతో జరుపుకున్నారు ఉదయం నుంచే యువతీ యువకులు, విద్యార్థులు, చిన్నారులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు మాజీ మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు బోయిన రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష మ్రణ్, మండల ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



# అంకితభావంతో విధులు నిర్వహించాలి

## అర్ధరాత్రి మెట్ పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మెట్ పల్లి/కోరుట్ల, ప్రభాతవార్త:





పోలీసులు అంకితభావంతో విధులు నిర్వహించాలని, రాత్రివేళల్లో గస్తీ తిరుగుతూ, అప్రమత్తంగా ఉండాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు. మెట్ పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను గురువారం అర్ధరాత్రి సమయంలో ఎస్ పి అశోక్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల, మెట్పల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి, అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో జీడీ బుక్‌ను పరిశీలించి, ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాత్రి డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ పి వెంట మెట్ పల్లి, కోరుట్ల ఎస్ ఐ లు కిరణ్ కుమార్, శ్రీకాంత్, రాంచంద్రం గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

మెట్‌పల్లి టౌన్ ,ప్రభాతవార్త:



పట్టణం లోని వాసవి గార్డెన్ లో ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు మైలారం రాంబాబు ఆద్వర్యంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు జగిత్యాల జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా మైలారపు లింబాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కులబంధువులు పాల్గొని పరస్పరం రంగులు చల్లుకుని, ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం విందు భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోట సుమన్, ఆర్యవైశ్య సంఘ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలిమి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీ ్మనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్, విద్యా కమిటీ కార్యదర్శి బండారి సదా శివ కుమార్, పాంపట్టి అరుణ్, వాసవి సేవాదళ్ కార్యదర్శి పుల్లూరి సనత్ కుమార్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చిటిమెల్ల శ్రీనివాస్, అన్ని కమిటీల కార్యవర్గ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## క్రీడలతో మానసిక ఉల్లాసం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, మానసిక పరిపక్వత ,బావోద్వేగ స్థిరత్వం క్రీడల వల్లే సాధ్యం అని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు. పట్టణంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను శుక్రవారం ప్రారంభించిన ముత్తయ్య రెడ్డి.. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లల్ని పోటీ వాతావరణం లో పరీక్షల్లో మార్కులని ప్రతిభకు కొలమానంగా భావించడం వలన పిల్లల్ని ఇతరులతో పోల్చుకోవడం వలన పలు కారణాలతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. స్టేడియంలో సాయంత్రం 4:00 ప్రారంభమైన పోటీలు 14/16/18/20 బాల బాలికలు యువతీ యువకులకు100 మీటర్ల పరుగు పందెం మరియు 400 మీటర్ల పరుగు పందెం నిర్వహించి ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 23 తేది హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు ఏ స్వప్న మరుపల్లి కార్తీక్. ప్రశాంత్ వేణు అథ్లెటిక్ సంఘం ఉపాధ్యక్షులు గజల్ రామ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాలలో 251 ర్యాంకు సాధించిన స్వప్న



మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:

ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో భాగంగా మెట్‌పల్లి పట్ట ణంలోని వెంకట్రావుపేట కు చెందిన బత్తుల శంకర్ కుమార్తె బత్తుల స్వప్న కు గ్రూప్ 2 ఫలితాల్లో రాష్ట్రంలో 251 ర్యాంక్ సాధించగా..శుక్రవారం విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాల్లో 46 ర్యాంక్ ను సాధిం చడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. స్వప్న గ్రూప్ 4 లో ఉత్తీర్ణత సాధించి కోరుట్లలోని రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ.. గ్రూప్ 2,3 లలో మెరుగైన ర్యాంక్ లు సాధించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. శంకర్ బీడీ కంపెనీ నిర్వహస్తూ కూతుర్ని ఉన్నత విద్యపై ప్రోత్సహించడంతో గ్రూపు 2 లో మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా వసంతోత్సవ వేడుకలు

### -శ్రీరామ నవమికి మాతలచే తలంబ్రాల స్వీకరణ

### -భక్తులచే హోలీ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణములోని పూరనిపేట శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం వసంతోస్తవ వేడుకలు నిర్వహించారు. వేడుకల అనంతరం రాబోయే ఏప్రిల్ మాసంలో జరిగే శ్రీ రామ కళ్యాణాన్నీ పురస్కరించుకుని శ్రీ సీతారామ లక్ష ్మణుల ఉత్స వ బేరాలను నూతన వదువరులుగా భద్రాచలం ప్రామాణికం శ్రీ రామచంద్ర మూర్తిని పెండ్లి కూమారునిగా సీతమ్మ తల్లిని పెళ్లి కూతురుగా లక్ష ్మణ స్వామిని తోటి పెండ్లి కొడుకుగా అలంకరించి వేడుకలకు ముస్తాబు చేశారు ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చారుల వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా మాతలచే స్వామివారి కళ్యాణానికి తలంబ్రాలు కలిపారు తదుపరి మాతలు తెచ్చినటు వంటి ఒడి బియ్యాన్ని స్వామివారికి సమర్పించారు తరువాత చందనోత్స వం కార్యక్రమం చేశారు తదుపరి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు స్వామివారి ప్రసాదంగా అన్నదానాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు మాతలు పాల్గొని విజయవంతం చేశారు.

# ధన్వంతరి ఆలయంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో నీ ధన్వంతరి ఆలయంలో జిల్లా మాజీ జడ్పీ చైర్పర్స న్ దావ వసంత సురేష్ మహిళలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలంతా సహజ సిద్ధమైన రంగులతో ఆనందంగా హోలీ పండగ జరుపుకోవాలని కోరుకుంటూ ఈ హోలీ పండుగ మన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. వారి వెంట జగిత్యాల్ మాజీ ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ జాగృతి నాయకురాలు అనురాధ సూర్య ధన్వంతరి దేవాలయం ఫౌండర్ మరియు ప్రధాన కార్యదర్శి వడ్లగడ్డ రాజన్న మరియు దేవాలయ కమిటీ సభ్యులు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా హోలీ వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ సంబరాలు చేసుకున్నారు బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ ల నాయకులు కార్యకర్తలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. హోలీ పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులతో ముంచెత్తారు. యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నా రు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు.



# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల వివరాలు వెల్లడించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఇల్లందుకుంట మండలంలో ఇప్పటి వరకు పంపిణీ చేసిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల వివరాలు వెల్లడించాలని బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము మరియు ప్రభుత్వ యంత్రాంగం మండలంలో ఇప్పటివరకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తుల వివరాలు మరియు పంచిన చెక్కుల వివరాలు వెల్లడించాలని అన్నారు. చెక్కుల పంపిణీలో అవినీతి జరిగిందని గత రెండు రోజుల క్రితం మాధ్యమాల్లో వచ్చిన సమాచారం పై అధికారులు స్పందించాలని కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైన వారికి చేరుతుందా లేదా అని అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కి సంబంధించి చెక్కులు పంపిణీకి సంబంధించిన రికార్డు మెయింటైన్ చేస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగము సరైన పర్యవేక్షణ చేస్తుందా లేదా ప్రభుత్వ పథకాల పట్ల ఇట్టి నిరక్ష ్య ధోరణి వల్ల ప్రజలు నష్టపోతున్నారని బాధితులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం , దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీష్, నాగసముద్రాల సంతోష్ పాల్గొన్నారు.

## సిరిసిల్ల వార్త



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేను సస్పెండ్ చేయడం తగదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి శుక్రవారం పేర్కొన్నారు . ప్రశ్నించే గొంతులు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం జగదీష్ రెడ్డి ఏం తప్పు మాటలు మాట్లాడారని సస్పెండ్ చేశారన్నారు. కాంగ్రెస్ కు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని, 6గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 15 నెలలుగా ప్రజల బాధలు పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే ను సస్పెండ్ చేయడం కాంగ్రెస్ నియంతృత్వ పాలనకు నిదర్శనమని, ప్రశ్నించే గొంతులను ప్రభుత్వం నొక్కాలని చూస్తోందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కి భంగపాటు తప్పదని హెచ్చరించారు.

## ఇల్లంతకుంటలో హోలీ వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో హోలీ పండుగ వేడుకలను ప్రజలందరూ శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఆటపాటలతో ఉదయం నుంచే యువతీ యువకులు, విద్యార్థులు, చిన్నారులు రంగులతో వీధుల్లో తిరుగుతూ ఒకరికి ఒకరు రంగులు చల్లు కుంటూ ఆనందంగా గడిపారు. స్నేహానికి చిహ్నంగా హులీ నిర్వహించుకోవడం ఒక మంచి సంప్రదాయం అని యువకులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు మండల యువకులు వేడుకల్లో పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి అఖండ భజనలో గాలిపెల్లి భక్తులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల శ్రీవారి అఖండ భజన కార్యక్రమంలో మండలములోని గాలిపెల్లి భజన భక్తులు పాల్గొన్నారు. తిరుమల తిరు పతి దేవస్థానం ఆహ్వానం మేరకు దైవ సన్నిధికి వెళ్లి భజన కార్య క్రమంలో పాల్గొన్నామని భక్తులు పేర్కొన్నారు. దాదాపు గత కొంతకాలంగా కాలంగా ప్రతి సంవత్సరం శ్రీవారి సేవలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ అఖండ భజన కార్యక్రమంలో భజన భక్తులు తాటికొండ అంజయ్య, రమణారెడ్డి, కుంభంసూర్య నారాయణ ,రాజశేఖర్ రెడ్డి, సత్యాదేవీ, అనసూర్య, విజయ, పిల్లి బాలవ్వ, పల్లె ఎల్లవ్వ, సుజాత గౌడ్, హరీష్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు హోలీ సంబరాల్లో పాల్గొన్న మహిళలు యువకులు చిన్నారులు

### -దేవాలయాల్లో పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలో చిన్న పెద్ద తేడా లేకుండా శుక్రవారం ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఉదయం నుండే మహిళలు చిన్నారులు యువకులు కలర్లు చేత పట్టుకొని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు కొందరు యువకులు గుడ్లు, టమాటలు నత్తిపై కొట్టుకుంటూ కలర్లు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకోసి సంబరాలు నిర్వహించుకున్నారుజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగులు సిబ్బంది చిన్నారులతో హోలీ సంబరాలలో పాల్గొన్నారు. అలాగే ఎస్పీ అశోక్ కుమార్ ఎస్పీ నూతన భవనంలో పోలీస్ సిబ్బంది సంబరాలను పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా పలువురు భక్తులు దేవాలయాలలో దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్ష మండల కేంద్రములో రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్ష శిబిరం లో ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం కోసం ఈ నెల 17న జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఉద్యమ కార్యక్రమాల్లో మాదిగ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరిన నేపథ్యంలో పార్టీలకు అతీతంగా మాదిగ బిడ్డలందరు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. దీక్షకు మద్దతుగా మాజీ ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సాదుల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు , అధ్యక్షుడు తడ్కపెల్లి భూమయ్య,రాగటి దేవదాసు ,జేరిపోతుల రవి పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

### -ప్రతి ఒక్కరూ ఐక్యతతో హోళీ జరుపుకోవడం సంతోషకరం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త

రంగుల పండుగ హోలీ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా చిన్న పెద్ద యువత మహిళలు తేడా లేకుండా ప్రజలు అనందోత్సవాల నడుమ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు బాటిల్లలో రంగు నీళ్ల తయారు చేసి తమ స్నేహితులపై చల్లగా, యువత ఒకరిపై ఒకరు రంగులు కోడి గుడ్లతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ద్విచక్రవాహనాలపై తిరుగుతూ ఒకరి కొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో సామూహికంగా వేడుకలు జరిగాయి. హోలీ పండుగ అనేది చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులో మునిగి తెలుతూ బంధుత్వాలను స్నేహాలనుమరింత దగ్గర చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో హోళి పండుగను అంగరంగ వైభవంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల, ఉపాధ్యాయులు, మహిళలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌తో కలిసి హోళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐక్యతతో అందరూ కలిసి హోళీ పండుగను జరుపుకున్నందుకు అనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్‌నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవినాయక్, దేశిడి శేఖర్‌రెడ్డి, 25వ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, ఎంఇఓలు బాలునాయక్, బాలాజీనాయక్, రవినాయక్, లక్ష్మణ్, వెంకన్ననాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోతు దశరథనాయక్, జిల్లా అధ్యక్షులుకుర్ర కృష్ణకాంత్, రవినాయక్, రవితేజ, నాగు, బాలాజీ, లక్ష్మణ్, మక్లా, సైదులు, మంత్రు, భీమ్లా, వెంకన్న, శ్రీనివాస్, రవీందర్‌నాయక్, నాగునాయక్, సక్రు, హరినాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనావత్ భాస్కర్‌నాయక్, తదితరులు సాల్గొన్నారు. పిఅర్‌టియు సంఘం అధ్వర్యంలో:పిఅర్‌టియు సంఘం అధ్వర్యంలో వసంతోత్సవ వేడుకల్లో మండల విద్యాధికారులు ఎల్. బాలునాయక్, వెంకన్న, లక్ష్మణ్, ఉపాధ్యాయులుగుడిపాటి కోటయ్యయాదవ్, కోల రాంరెడ్డి, రాజు, మైనం కృష్ణయ్య, ఏ కురువనాయక్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులుఅశోక్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రభార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, పులిపాటి సత్యనారాయణ, రమేష్, రంగారెడ్డి, వడ్డగాని జానయ్యగౌడ్, శ్రీనివాస్, బాలు, సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్, భాషానాయక్ తదితరులు పాల్గొన్నారు. యాదవ సంఘం అధ్వర్యంలో,. మిర్యాలగూడ యాదవ సంఘం అధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారంఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)కి హోళీ పండుగ సందర్శంగా శుభాకాక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్నయాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షులుకట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, మందుల అశోక్‌కుమార్, జానపాటి శ్రీనివాస్, గంగుల బిక్షంయాదవ్, బచ్చన మహేష్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ యోగా నృసింహుడి తెప్పోత్సవం, డోలోత్సవం

## భక్తులతో నిండిన కోనేరు

ధర్మపురి ప్రభాతవార్త:





ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మరో ప్రధాన ఘట్టమైన శ్రీ యోగ లక్ష్మీ నరసింహస్వామి తెప్పోత్సవ, డోలోత్సవ కార్యక్రమాలను శుక్రవారం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అన్ని ఆలయాల్లో ఉదయం వేళలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ యోగా నరసింహస్వామి ఉత్సవమూర్తులను పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో దేవాలయం నుండి బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు) వరకు ఊరేగింపుగా తీసుకు వచ్చారు. తదుపరి తెప్పోత్సవంలో భాగంగా స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షి ణలు చేయగా అంతకుముందే కోనేరులోకి వేలాదిమంది భక్తులు స్వామివారి కోసం వేచి ఉండగా కొనేరంతా భక్తులతో నిండిపోయింది .కోనేరులో స్వామివారి వెంట భక్తులు ప్రదక్షణ చేస్తూ, బుకా గులాలు చల్లుతూ స్వామివారిని దర్శించుకున్నారు. తదుపరి డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరులో గల మంటపం పైకి తీసుకువెళ్లి మంటపంలో ఏర్పాటు చేసిన ఊయలపై అశీనులను చేశారు. అర్చకులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు క్యూలైన్ల ద్వారా మంటపం పైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు . ఉదయం నుండి రాత్రి వరకు కోనేరులో భక్తుల సందడి కనిపించింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అపరశబరిమలై.. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో...

# అంగరంగ వైభవంగా 26వ వార్షికోత్సవ పూజలు

## కదలివచ్చిన భక్తజనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపర శబరిమలైగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి అయ్యప్ప జన్మనక్షత్రం ఉత్తర నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని, 26వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆనాడు ప్రజలు, భక్తులు ఇచ్చిన 2కోట్ల రూపాయల విరాళాలతో ఈహలోక వైకుంఠంగా, సర్వదేవత మూర్తుల నిలయంగా రూపుదిద్దుకున్న జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం, రాష్ట్రంలో అనేక అయ్యప్పస్వామి ఆలయాల నిర్మాణానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి ఆలయాన్ని గత నెల రోజులుగా శుద్ధి చేసి, సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాన్ని సప్తవర్ణాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గుడవర్తి శ్రీనివాసశర్మ, సహాయ అర్చకులు ప్రేమ్ నారయణ మిశ్రాల ఆధ్వర్యంలో ఉదయం 5.30 ని॥లకు మొదలైన ప్రత్యేక పూజ కార్యక్రమాలు రాత్రి మహాపడిపూజ కార్యక్రమం ముగిసాయి. తొలుత సుప్రభాత సేవ, గణపతిపూజ, రక్షబంధనం, మండపారాదన, అష్టోత్తర (108) కలశాలతో ప్రత్యేక పూజ, గణపతిహోమం, నవగ్రహా రుద్ర, మూలమంత్ర హోమం, జయాదిహోమం, బలిహరణ, మహాపూర్ణాహుతి, నవవిద అభిషేకాలు, అష్టదశ, అష్టోత్తర కలశ ఘటాభిషేకములు, హారతి, మంత్రపుష్పములు, శాస్త్రోకంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఎనిమిండ్ల రాజేం ద్రప్రసాద్ గురుస్వామి, ఆధ్వర్యంలో అన్ని విధాల ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ గత సంవత్సరం రెండోవ పుష్కర మహా కుంభాబిషేకం నిర్వహించడం జరిగిందన్నారు. సంవత్సర కాలంగా ఆలయ ప్రాంగణంలో రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని తట్టుకునేందుకు ఆలయ ప్రాంగణాన్ని ఆనుకుని ఉన్న మరింత స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, విస్తరణ కార్యక్రమాలు భక్తుల సౌకర్యార్థం ఆలయ పైభాగంలో శాశ్వత నీడనిచ్చే షెడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. భక్తులు ఆలయంలో జరుగుతున్న అభివృద్ధికి వారి ఇష్టానుసారంగా ముందుకు వచ్చి సహకరించాలని జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు. అనంతరం ఆలయంలో 12గంటల ప్రాంతంలో సర్వంగా సుందరంగా వజ్రవైడుర్యాలతో పసిడి హారాలతో, సప్త వర్ణాల పుష్పాలతో అలంకరించిన స్వామి వారి మూలవిగ్రహానికి ప్రత్యేక హారతులు అందజేసారు. భక్తులు తీర్థ ప్రసాదాలు అందుకున్న అనంతరం ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు ప్రారంభమైన 26వ వార్షికోత్స ప్రత్యేక మహాపడిపూజ కార్యక్రమం రాత్రి 11గంటల వరకు జరిగింది. ఈ మహాపూజ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారులు సరిత మల్లారెడ్డి, ముక్క నారాయణ, బచ్చు శివకుమార్, ఎల్లారెడ్డి గురుస్వామి, అయిత శివప్రసాద్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, సామాల ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సామాల వెంకట్‌రెడ్డి, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివకుమార్ గురుస్వామి, వేణు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామి, ముక్క మనోహర్, అయ్యప్ప శ్రీనివాస్‌లతోపాటు వందలాది మంది అయ్యప్ప భక్తులు, మహిళు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

## పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులు హోలీ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ కలెక్టర్ బిఎస్ లతా దేవి జిల్లా విద్యాధికారి రాము గారిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు

## రాజన్న సేవలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సతీమణి

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సతీమణి పద్మిని దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సిబ్బంది ఉన్నారు.

## అర్ధరాత్రి జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అర్ధరాత్రి సమయంలో



జగిత్యాల టౌన్ కోరుట్ల, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ లలో ని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. అర్ధరాత్రి సమయంలో పోలీసుల పెట్రోలింగ్, గస్తీ పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మెట్పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జీడీ బుక్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్‌లో ఉన్న సిబ్బంది వివరాలు, విధులను అడిగి తెలుసుకున్నారు. రాత్రి డ్యూటీ వివరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## ఏప్రిల్ 9 నుండి ఎస్‌ఏ - 2 పరీక్షలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు వార్షిక పరీక్షలు(ఎస్ఏ - 2) ఏప్రిల్ 9 తేదీ నుండి 17వ తేది వరకు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 9వ తేదిన తెలుగు, 10వ తేదిన హిందీ, 11వ తేదిన 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తెలుగు, 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఆంగ్లము, 12వ తేదిన ఒకటి నుండి 5వ తరగతి వరకు ఆంగ్లము, 6, 7 తరగతులకు సాంఘిక శాస్త్రము, 8,9 తరగతులకు గణితము, 13వ తేదిన ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గణితము, 6, 7 తరగతులకు సామాన్య శాస్త్రము, 8, 9 తరగతులకు భౌతిక శాస్త్రము, 16వ తేదిన ఒకటి నుండి 5వ తరగతి వరకు ఈవిఎస్, 6, 7 తరగతులకు గణితము, 8, 9 తరగతులకు జీవశాస్త్రము, 17వ తేదిన 8, 9 తరగతి వరకు సాంఘిక శాస్త్రము నిర్వహించడం జరుగుతుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఒకటి నుండి 7వ తరగతి వరకు పరీక్షలు 9 గంటల నుండి 11.30 వరకు, 8 తరగతి కి 9 గంటల నుండి 11.45 వరకు, 9వ తరగతికి ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

## నూతన భవనాన్ని ప్రారంభించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన ఇంటిని శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభిం చారు. ఈ నూతన భవనాన్ని కరీంనగర్ రూరల్ ఏసిపి గా విధులు నిర్వహిస్తున్న ఎఎస్పీ శుభం ప్రకాష్ కు కేటాయించగా అందులో అయన నివాసముండనున్నారు.పోలీసు కమిషనర్‌తోపాటు రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్, ఆర్ఐ లు శ్రీధర్ రెడ్డి, సురేష్, పోలీసు హౌసింగ్ ఏ.ఈ. కన్నా తో పాటు అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**వీణవంక, (ప్రభాత వార్త):**
వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు.



ఇందులో భాగంగా ఈ శుక్రవారం 4 వ వారం మేకల రాజిరెడ్డి స్మారకార్థం వారి సతీమణి మేకల ప్రమీల అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆలయంలో ప్లాస్టిక్ రహితంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రయత్నం చేస్తూ పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఇస్తార్లలో భోజనం వడ్డిస్తున్నామని తెలియజేశారు. ఈ మంచి కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులు పైన ఉండాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రూప్ - 2,3 లో కొలువులు సాధించిన విశ్వ సారథి

**వీణవంక, (ప్రభాత వార్త):**
ఇటీవల గ్రూప్ - 4 స్టేట్ ర్యాంక్ 218వ సాధించి జూనియర్ సిసిఎల్ఏ విభాగంలో అసిస్టెంట్ (రెవిన్యూ) ఉద్యోగం సాధించి అందరిని హౌరా అనిపించాడు విశ్వ సారథి. అదే విధంగా నిన్న, మొన్న ప్రకటించిన గ్రూప్ - 2,3 లో 566, 205 ర్యాంకులు సాధించి వీణవంక మండల నర్సింగాపూర్ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు. విశ్వ సారథి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



కాగా విశ్వ సారథి ఒకటి నుంచి ఆరవ తరగతి వరకు వీణవంకలోని శిశు మందిర్ స్కూల్ లో, 7 నుంచి పదవ తరగతి జమ్మికుంట లోని కాకతీయ హైస్కూల్ లో, ఇంటర్ హైదరాబాద్ లోని నారాయణ జూనియర్ కాలేజీలో పూర్తి చేసి ఉద్యోగ సాధనలో నిమగ్నమయ్యాడు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

**జమ్మికుంట/హుజూరాబాద్, (ప్రభాత వార్త):**
గ్రూప్ - 1,2,3 ఉద్యోగ ఫలితాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో హుజూరాబాద్ లో జరుగుతున్న నిరసన దీక్షలు శుక్రవారంకు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతారని ప్రచారం జరుగుతుంటే బిల్లు రాక ముందే హడావుడిగా ఉద్యోగ ఫలితాలు ప్రకటించడం మాదిగలను వర్గీకరణ ఫలాలకు దూరం చేయడమే అవుతుందని, దీనిని సమాజం మొత్తం గమనించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మాటను నిలబెట్టుకొని వర్గీకరణను అమలు చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, లేకుంటే మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. ఈ దీక్షల్లో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, జనతాదళ్ (సెక్యులర్) పార్టీ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరు వాసు, మారేపల్లి శ్రీనివాస్, బొరగాల రాజ్ కుమార్, శనిగరం భాస్కర్, మేకల మొగిలయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, అరికిళ్ల ఐలయ్య, మారుముళ్ళ కిరణ్ పాల్గొన్నారు.



## అంగరంగా వైభవంగా శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

**కమలాపూర్, (ప్రభాత వార్త):**
కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలోని శ్రీ వీరభద్ర స్వామి యొక్క వార్షిక బ్రహ్మోత్సవాలు దేవత యొక్క ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుతో ప్రారంభించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత శనివారం బండ్లు తిరుగుట, ఆదివారం ఉత్సవాలతో ముగుస్తాయి. కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలోని శ్రీరామ భద్ర స్వామి గుట్ట వద్ద



ప్రతి సంవత్సరం హోళీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే శ్రీరామ భద్ర స్వామి బ్రహ్మోత్సవాలు చాలా ఉత్సాహంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మర్రిపల్లిగూడెం లోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నుండి రామభద్ర స్వామి ఉత్సావ విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగింపుగా రామభద్ర గుట్ట వద్దకు భక్తుల కోలాహలం నడుమ 4 కిలోమీటర్లు పాదయాత్రగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం పాతర్లపల్లి గ్రామస్తులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు శనివారం దేవతకు బండ్లు తిరుగుట, స్వామివారికి మొక్కులు చెల్లిస్తారు. ఆదివారం తిరిగి స్వామి వారు దేవాలయ ప్రవేశంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. విద్యుత్ శాఖ బ్రహ్మోత్సవ జాతర సమయంలో విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇట్టి జాతర సందర్భంగా మర్రిపల్లిగూడెం, మర్రిపల్లి, పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కమలాపూర్ మండల వ్యాప్తంగా హోళీ సంబరాలు

**కమలాపూర్, (ప్రభాత వార్త):**
కమలాపూర్ మండల వ్యాప్తంగా శుక్రవారం హోళీ వేడుకలను ప్రజలు



ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువతీ, యువకులు, మహిళలు, అధికారులు, ఉద్యోగులు అనే తారతమ్యం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు జల్లుకుంటూ అందరూ హోళీ వేడుకలను ఘనంగా జరుపుకొని తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. మండల కేంద్రంలోని వసతి గృహాల్లోని విద్యార్థులు రంగులు జల్లుకొని ఆనందంగా హోళీ వేడుకలను ఆస్వాదించారు.

## టిఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ కు ఎమ్మెల్యే సన్మానం.

**శాయంపేట,మార్చి 14,( ప్రభాతవార్త)**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల మధుసూదన్ ను శుక్రవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శాలువతో సన్మానించారు. ఈ మేరకు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం వారి హక్కుల సాధనకై కృషి చేయాలని మధుసూదన్ కు సూచించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ మండల ప్రజాక్షేత్రంలో గత కొంతకాలంగా పనిచేసిన అనుభవం ఉందని తన పద్మశాలి కుటుంబం కోసం అహర్నిశలు శ్రమిస్తునని పేర్కొన్నారు.




## నేటి నుండి.. అంగన్వాడీలలో సహా ఒంటిపూట బడులు షురూ..

**జమ్మికుంట/హుజూరాబాద్, (ప్రభాతవార్త):**
రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకు ఎండలు ముదురుతుండడంతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 శనివారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలతో పాటు, ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు ఒంటిపూట బడులు నడపాలని రాష్ట్ర విద్యాశాఖ గురువారం ఆదేశించింది.



దీనికి తోడు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను దృష్టిలో పెట్టుకుని, సర్కారు పెద్దబడులతో పాటు అంగన్వాడీ కేంద్రాలను సైతం ఉదయం 8గంటల నుండి, మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గతంలో కన్న ఈ యడాది ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయని ఇప్పటికే రాష్ట్ర వాతావరణ శాఖ అధికారులు ముందస్తుగా వెల్లడించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒంటిపూట బడులు సక్రమంగా నిర్వహించడానికి జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు ఐసిడిఎస్ ఉన్నతాధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో ప్రభుత్వం ఒంటిపూట బడులు ప్రారంభంకానున్నాయి.

## జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామిక చర్య

**బోయినిపల్లి, (ప్రభాత వార్త):**
మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని న్యాయవాది, చొప్పదండి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ.... స్పీకర్ ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి జగదీశ్వర్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేశాడని, ఇలా స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆరోపించారు. సభా నియమాలను అధికార పక్షానికి ఒకలా, ప్రతిపక్షానికి మరోలా పాటించడం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా స్పీకర్ తన తప్పు తెలుసుకొని జగదీశ్వర్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్, ప్రెస్ ఆధ్వర్యంలో హోళీ సంబరాలు.

**మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై జక్కుల పరమేష్.**

**శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)**
శాయంపేట పోలీస్,ప్రెస్ మిత్రులు కలిసి స్టేషన్ ప్రాంగణంలో హోళీ సంబరాలు ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ పకృతి సహజ సిద్ధమైన రంగులతోనే హోళీ వేడుక ప్రెస్ మిత్రుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అనంతరం మండల ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్, రైటర్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, చందు, సాంబమూర్తి, రంగు శ్రీధర్ ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## టిఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ కు ఎమ్మెల్యే సన్మానం.

శాయంపేట,మార్చి 14,( ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల




మధుసూదన్ ను శుక్రవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శాలువతో సన్మానించారు. ఈ మేరకు పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం వారి హక్కుల సాధనకై కృషి చేయాలని మధుసూదన్ కు సూచించారు. అనంతరం మధుసూదన్ మాట్లాడుతూ మండల ప్రజాక్షేత్రంలో గత కొంతకాలంగా పనిచేసిన అనుభవం ఉందని తన పద్మశాలి కుటుంబం కోసం అహర్నిశలు శ్రమిస్తునని పేర్కొన్నారు.

## పోలీస్, ప్రెస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు.

### మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై జక్కుల పరమేష్.

శాయంపేట, మార్చి 14, (ప్రభాతవార్త)

శాయంపేట పోలీస్,ప్రెస్ మిత్రులు కలిసి స్టేషన్ ప్రాంగణంలో హోలీ సంబరాలు ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.ఈ మేరకు ఎస్సై మాట్లాడుతూ పకృతి సహజ సిద్ధమైన రంగులతోనే హోలీ వేడుక ప్రెస్ మిత్రుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అనంతరం మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్, రైటర్ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, చందు, సాంబమూర్తి, రంగు శ్రీధర్ ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

.శాయంపేట,మార్చి14, (ప్రభాతవార్త)

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకని భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మదీన మజీదులో ఎమ్మెల్యే గండ్ర సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## హనుమకొండ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో హోలీ సంబరాలు

### ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రభాతవార్త సుబేదారి:

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు గౌరవనీయులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి స్వీట్స్ అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై విజయమే హోలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షి   ంచారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్షి   ్మ, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్య, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ కాలనీలో ఘనంగా హోలీ వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ సుబేదారిలోని ఎక్సైజ్ కాలనీలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు ఉదయాన్నే స్నేహితులు బంధువులు ఒకే దగ్గర చేరి వివిధ రకాల రంగులతో ఒకరినొకరు ఆప్యాయంగా సంతోషాలతో వారి యొక్క జీవితం రంగులమయం కావాలని ఈ హోలీని ఘనంగా నిర్వహించుకున్నారు

## ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు

### అయ్యప్ప బృందం చే మహా అన్నదాన కార్యక్రమం

బోనకల్, ప్రభాతవార్త:

బోనకల్ మండల పరిధిలో లక్షీ   ్మపురం గ్రామ అయ్యప్ప స్వామి భక్తి బృందం వారు అయ్యప్ప జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప బృందం సభ్యులు, చింతల గోవిందరావు, నంద, మేడేపల్లి శ్రీనివాస చారి, మేడేపల్లి రామకోటయ్యచారి ,వేణు, గోపి, తదితర అయ్యప్ప భక్తి బృందం పాల్గొన్నారు

## బోధగయ మహాబోధిని రక్షించుకుందాంబుద్ధ విహార్ బౌద్ధులచే నిర్వహించాలి

### అంబేద్కర్ యువజన యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య

మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :




బోదగయమహాబోధి బుద్ధవిహార్ ను బౌద్ధులచే నిర్వహించాలని, బిటి ఆక్ట్ 1949 ని రద్దు చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుపాక ఎల్లయ్య డిమాండ్ చేశారు. బోధగయను రక్షి   ంచి బుద్ధ విహార్ ను రక్షి   ంచే పూర్తి బాధ్యత బౌద్ధ బిక్షువులకే ఇవ్వాలని బోధగయలో పోరాటం చేస్తున్న బౌద్ధ బిక్షి   వులకు సంఘీభావంగా హనుమకొండ జిల్లా కేంద్రం, అంబేద్కర్ సెంటర్ గౌతమ బుద్ధ విగ్రహ ప్రాంగణం నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన నిరసన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్ధార్థుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందిన బుద్ధగయ లోని ప్రాంతంలో బౌద్ధ వ్యవహారాలను బీటీ యాక్ట్ 1949 ఏర్పాటు చేసుకొని బౌద్ధ సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఉన్నారని అందులో నలుగురు బ్రాహ్మణులు, నలుగురు బంతేలు, ఒక కలెక్టర్ సభ్యులుగా ఉండి బౌద్ధ వ్యవహారాన్ని కొనసాగిస్తున్న ప్రాంతంలో ప్రస్తుతం బ్రాహ్మణులే బౌద్ధ వ్యవహారాలను కొనసాగించాలని ఒక కుట్రపూరితంగా బంతేజీలకు ఇబ్బందులను కలిగిస్తున్నారని అన్నారు. జాతీయ సమైక్యతలో భాగంగా ఎవరి మతాన్ని వారు నిర్వహించుకోవడానికి స్వేచ్ఛను కల్పించాలని నిరసన ధర్నాలు చేస్తున్న బౌద్ధ భిక్షువులకు సంఘీభావంగా ప్రగతిశీల వాదులు, ప్రజా సంఘాల వారు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బుద్ధ గయను రక్షి   ంచాలని వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లకు నివేధిం చనున్నట్లు తెలిపారు. ధర్నాను ఉద్దేశించి ఆదివాసి ఉద్యమ కారులు సోమ రామమూర్తి మాట్లాడుతూ లౌకిక భారతదేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం ఉన్నప్పుడు, ప్రతి మతాన్ని గౌరవించినప్పుడే భారత రాజ్యాంగం వర్ధిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు డాక్టర్ నవీన్, బిఎల్ఎఫ్ నాయకులు ఐతం నగేష్ పాల్గొన్నారు.

## ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రీ బిక్షపతి

మార్చి 14, ప్రభాతవార్త బాలసముద్రం :

పీడిత తాడిత శ్రమజీవుల అండగా పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ప్రపంచ గతిని మార్చిన మేధావి కారల్ మార్క్స్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. నిరంతర అధ్యయనం చేస్తూ దాదాపు 30 సంవత్సరాల పాటు దాస్ కాపిటల్ పెట్టుబడి గ్రంథాన్ని రచించి కార్మిక వర్గానికి అండగా కుటుంబంలో అనేక ఇబ్బందులు వచ్చినా పిల్లలు అనారోగ్యంతో చనిపోయినా కూడా దహన సంస్కాలకు డబ్బులు ఇవ్వలేని ఇంటి అద్ద చెల్లించలేని దేశాల నుంచి బహిష్కరించిన కూడా లండన్ లో తన జీవితాన్ని తుది శ్వాస విడిచిన వ్యక్తి కారల్ మార్క్స్ అన్నారు. ప్రపంచాన్ని అప్పటివరకు పలువురు మేధావులు పరిపరి విధాల అధ్యయనం చేసి భాషలు చెప్పినప్పటికీ కారాలు మార్క్స్ ఒక్కరే ప్రపంచాన్ని మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉన్నదని తెలియ చెప్పడమే కాకుండా ఆ ప్రపంచాన్ని మార్చడం కోసం ఆయుధాలను అందించిన గొప్ప వ్యక్తిని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన కారల్ మార్క్స్ 114 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కారులు మార్క్స్ చిత్రపటానికి జిల్లా నాయకత్వం సమక్షంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అసమానతలతో కూడిన పెట్టుబడిదారీ సమాజాన్ని మార్చడం, సమ సమాజ సమాజాన్ని నడిపించడం, దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడం కోసం కారుల మార్క్స్ జీవితాంతం కృషి చేశారని అన్నారు. ప్రపంచ మానవాళికి మార్క్సిజం మాత్రమే ప్రత్యామ్నాయ మార్గం అని, పెట్టుబడిదారీ విధానం లో దోపిడి సామాన్యమే అని, అతిథుడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి రావడం తథ్యమని, వారికి ఆయుధమే మార్క్స్ అందించిన కమ్యూనిస్టు ప్రణాళిక అని బిక్షపతి గారు అన్నారు. మన సమాజం కోసం దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేయడమే మార్క్స్ కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నేదునూరి రాజమోళి, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్ నాయక్



# జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు

పోటెత్తిన భక్తులు

అమ్మవారికి అభిషేకాలు

ప్రత్యేక పూజలు

ఘనంగా ఆలయంలో హోలీ వేడుకలు





**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి పోటెత్తారు. ఈ మేరకు ఉదయం అమ్మవారికి అభిషేకాల అనంతరం ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవారిని సాంప్రదాయబద్ధంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం అమ్మ వారు పల్లకి పైన ఆసీనులు కాగా అశేష భక్తజన సంద్రంలో అమ్మవారి పల్లకి సేవ కొనసాగింది అమ్మవారి సేవలను కొనియాడుతూ పాడిన పాటలు మారుమోగగా ఆలయం చుట్టూ పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయంలో అమ్మవారికి ఉంజాల్ సేవ నిర్వహించగా అమ్మవారి పాటలను పాడుతూ భక్తిశ్రద్ధల మధ్య ఆలయం మార్మోగింది జ్ఞాన సరస్వతి మాతాకీ జై లక్ష్మీ మాతాకీ జై లలితాదేవి మాతాకీ జై అంటూ భక్తులు అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలను అందించారు అనంతరం అన్న ప్రసాదాలను భక్తులు స్వీకరించారు ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు పసుపు కుంకుమలతో ఒకరికొకరు ముఖానికి పెట్టుకుంటూ ఆనందాలను పొందారు ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు గడ్డం రమేష్ వడ్లూరు సుధాకర్ ఆలపించిన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి వారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వచనాలను అందించారు

# చొప్పదండి వార్త



## దేవాలయనికి విరాళం

*గంగాధర.. ప్రభాత వార్త*



గంగాధర మండలం ఉప్పరా మళ్యాల గ్రామం లో ని (తుమ్మెదలగుట్ట ) స్వయంబు వెలిచినా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శిచించుకున్న చొప్పదండి నియోజకవర్గ సామాజిక వేత్త తుడి లచ్చన్న.ఆలయ అభివృద్ధి కొరకు పది వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు శాలువా తో సత్కరించి స్వామి వారి ప్రసాదం అందజేశారు

## జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నం

మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త,** సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తెలిపారు. స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే నెపంతో జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో పాలన చేతకాక, ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల గొంతుకగా అసెంబ్లీలో నిలదిస్తూ, ప్రజల కోసం ప్రజల పక్షాన ఉంటూ పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరి కాదన్నారుప్రశ్నించే గొంతుకలను నొక్కాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రానున్న రోజుల్లో ఈ కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెప్తారు. అని తెలిపారు మీరు ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుంటే,రాష్ట్ర వ్యాప్తంగా మీ మీద తిరుగుబాటు చేస్తామని సుంకె ఈ సందర్భంగా హెచ్చరించారు.

## దీన్ దయాల్ స్పర్స్ యోజన పోస్టల్ స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

*నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త*



జాతీయ పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ స్పర్స్ యోజన స్కాలర్షిప్‌నకు విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు స్పందన, మామిడాల యశ్వంత్, 7వ తరగతికి చెందిన ఆసద్, షహజాద్, కొప్పు యశ్వంత్, సుశాంత్, రాజు, భవ్యశ్రీ, రిషితలు జిల్లా స్థాయిలో వివిధ అంశాల్లో ఉత్తమ ప్రాజెక్టులను సమర్పించినందుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి నెలకు 500 రూపాయాల చొప్పున సంవత్సరానికి 6000 రూపాయలు స్కాలర్షిప్ కింద అందించినట్లు నర్సంపేట పోస్టల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ రావు తెలిపారు.ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థుల ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్లకు ఎంపిక కావడం అభినందనీయమని,పోస్టల్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అపూర్వ ప్రతిభను చూపి స్కాలర్షిప్లకు ఎంపిక విద్యార్థులను సుచేందర్ రావు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ పోస్టల్ ఉద్యోగి అశోక్, గైడ్ టీచర్స్ రవీందర్‌లు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా హోలి సంబరాలు

*నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త*



హోలి మహోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ వ్యాప్తంగా ప్రజలు హోలి సంబరాల్లో మునిగి పోయారు. చిన్నా పెద్ద తేడా లేకుండా పలు రకాల రంగులను పూసుకొని సంతోషంగా ఆడుకున్నారు. హోలి ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తుందనే నేపథ్యంలో ప్రజలతో పాటు అధికారులు రాజకీయ నాయకులు, మహిళలు, యువకులు, ఎంతో సంబురంగా హోలి వేడుకలను నిర్వహించుకున్నారు. పట్టణంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు స్థానిక ఏసిపి కార్యాలయానికి పోయి సంబరాలు నిర్వహించుకున్నారు. యువకులు ప్రధాన రహదారిపై రంగులు రుద్దుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**దుగ్గొండిలో....**

మండలంలోని 34 గ్రామల్లో చిన్న పెద్దలు తారతమ్యం లేకుండా హోలి సంబరాలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఉదయం లేచి కాలకృత్యాలు ముగించుకొని చిన్న పెద్దలు వివిధ రంగులు కలుపుకొని సీసాలలో పోసుకొని ఒకరిమీద ఒకరు అనురాగ ఆప్యాయతల మధ్య చల్లుకుంటారు.

## అయ్యప్ప స్వామి 26వ వసంతోత్సవం ప్రతిష్టాపన మహోత్సవం

**నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త** నర్సంపేట, డివిజన్లోని మొట్టమొదటి అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం చేసి శుక్రవారం నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26 సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించారు.ఈ అయ్యప్ప స్వామి దేవాయలంలో గత 25 సంవత్సరాలు వేలాదిమంది అయ్యప్ప మాలధారణ ధరించి భక్తిశ్రద్ధలతో శబరిమలైకి వెళ్లి వస్తూ వారి యొక్క భక్తిని చాటుతూ వేలాదిమంది అయ్యప్ప స్వాములు నర్సంపేట పట్టణం నర్సంపేట డివిజన్లోని ఆరు మండలాల అయ్యప్ప స్వామి భక్తులు ఈ యొక్క దేవాలయం దర్శించుకొని వారి యొక్క భక్తిని ప్రతి సంవత్సరం మాలధారణతో చాటుతూ అయ్యప్ప స్వామి దీవెనలను పొందుచున్నారు.ఇలాగే రానున్న రోజుల్లో భారతదేశంలోని సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హిందూ ధర్మం కోసమై ప్రతి ఒక్కరు పాటుపడుతూ మన యొక్క పూర్వీకుల కలలు నెరవేరుస్తారని ఆశిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పంజాల వెంకట్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపతి లక్ష్మీనారాయణ, శ్రీ రామేశ్వరయ్య, దోమకుంట్ల సదానందం, చింతల కమలాకర్ రెడ్డి, సింగిరికొండ రవీందర్, సింగిరికొండ మాధవశంకర్, దొడ్డ రవీందర్, సైఫా సురేష్, దేవాలయం అయ్యగార్లు దేశిస్ మిశ్రా, ప్రణయ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సహాయం..

సామాజిక వేత్త తుడి లచ్చన్న...



**గంగాధర..ప్రభాతవార్త** గంగాధర మండలం కొండయ్యపల్లి గ్రామానికి చెందిన ద్యావ దుర్గయ్యకు ముగ్గురు ఆడపిల్లలు చాలా నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని కుటుంబం గడవని పరిస్థితి అష్టకష్టాలు పడి ఇద్దరు కూతుళ్ళ పెళ్లి చేసాడు ఆ పేద తండ్రి ఇప్పుడు చిన్న కూతురు ద్యావ జ్యోతికి మంచి సంబంధం రావడంతో పెళ్లి ఎలా చేయాలో తెలియని దిన స్థితి లో ఉండగా ఆ తండ్రి తెలిసినవారి సహకారంతో తుడి లచ్చన్న గారిని సంప్రదించగా లచ్చన్న పెద్ద మనసుతో ఆ ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సహాయం చేసి ఒక పెద్దన్నల పవిత్రమైన కార్యంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా కొండయ్యపల్లి గ్రామ ప్రజలు తుడి లచ్చన్నకు కృతజ్ఞతలు తెలియజేసారు...

## మృతుని కుటుంబానికి సంపత్ చేయుత

*చొప్పదండి ప్రభాతవార్త,*



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి భూసాల రోహిత్ ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ కుటుంబాన్ని బిజెపి జిల్లా నాయకులు దొంతి సారపు సంపత్ చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు రోహిత్ మృతి తీరని లోటు అని ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఆయన ఆత్మహత్యకు పాల్పడడం దురదృష్టకరమని పేర్కొన్నారు విద్యార్థి పూర్తి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు

### వేములవాడ పట్టణంలో

# అక్షయ లాడ్జిలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తితో పాటు లాడ్జి యజమానిపై కేసు నమోదు

## లాడ్జి,హోటల్స్ కేంద్రగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్... ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... వేములవాడ పట్టణ కేంద్రంలో అక్షయ లాడ్జి నందు వేములవాడ పట్టణానికి చెందిన మల్లె రత్నయ్య తాండ్రి పెద్ద అంకయ్య, వయసు38 అనే వ్యక్తి అక్షయ లాడ్జి ఓనర్ శీలం విజయ్ కుమార్ తో కలసి అక్షయ లాడ్జిలో హైదరాబాద్ నుండి అమ్మాయిలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు అక్షయ అక్షయ లాడ్జి పై తనిఖీ లు చేపట్టి ఒక విటుడు, ఒక అమ్మాయిని మరియు మల్లె రత్నయ్య,శీలం విజయ్ కుమార్ లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఈ రోజు మల్లె రత్నయ్య రిమాండ్ కి తరలించడం జరిగిందని వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.హోటల్స్, లాడ్జి లలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కటిన చర్యలు తప్పవని,హోటల్స్, లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని,లాడ్జిలో సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

# నేత్రపర్వంగా సాగిన వెంకటేశ్వర స్వామి రథోత్సవం

## భారీగా తరలి వచ్చిన భక్తజన సందోహం

చందుర్తి మార్చి 14 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం అత్యంత కన్నుల పండుగ సాగింది. శ్రీలక్ష్మీ ౖ వెంకటేశ్వరస్వామి స్వామి రథోత్సవం సందర్భంగా ఆలయంలో నిత్యారాధన, రథ హోమం, పూర్ణాహుతి, రథ బలిహరణ, పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యుల వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య ఘనంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. రథోత్సవ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రథాన్ని గ్రామంలో పురవీధులతో పాటు పురాతమైన వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ఊరేగింపు చేశారు. రథం ముందు మహిళలు మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు, రథోత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ ఆలయ కమిటీ అధ్యక్షులు కొండా లక్ష్మణ్ , నాయకులు లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, ఏనుగుల లచ్చిరెడ్డి, కటకం చంద్రయ్య, అంబాల శ్రీకాంత్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఐ

చందుర్తి మార్చ్ 14 ప్రభాతవార్త:






చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ ౖ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం వెంకటేశ్వర స్వామిని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య దర్శించుకుని పూజలు నిర్వహించారు, ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యులు పోలీస్ అధికారులకు ఆశీర్వాచనం అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సై అనిల్ కుమార్, నాయకులు మల్యాల గంగనర్సయ్య, గడ్డం తిరుపతి రెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అంబాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:



నగరంలోని కిసాన్ నగర్ ప్రాంతంలో గురువారం జరిగిన దాడి ఘటనలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులు ఐదుగురిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.త్రీ టౌన్ పోలీసుల కథనం మేరకు ఈ నెల 12న ఫేమస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో పనిచేస్తున్న జగదీష్, రాజులకు మధ్య ఫోన్ ఇంటర్నెట్ విషయంలో గొడవ జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని జగదీష్ తన సోదరులతో కలిసి 13వ తేదీ ఉదయం రాజు ఇంటికి వెళ్లి దాడి చేసేందుకు ప్రయత్నించగా రాజు అతని సోదరుడు ఆకాశ్ లు పరారయ్యారు. వారిని అడ్డుకున్న రాజు తండ్రి భగత్ ను విచక్షణ రహితంగా కొట్టడంతో తీవ్ర రక్త గాయాల అపస్మారక స్థితికి చేరుకున్నాడు. భగత్ ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఈ ఘటనపై రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగదీష్ 22,శంకర్ 45, భరత్ 33, దీపక్, కృష్ణ 28 లపై త్రీ టౌన్ పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. నిందితులు ఐదుగురు గురువారం నుండి పరారీలో వుండి శుక్రవారం సాయంత్రం కారణగడ్డ సమీపంలోని వ్యవసాయ మార్కెట్లో తలదాచుకున్నార న్న సమాచారంతో త్రీ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐదుగురిపై నమోదైన హత్య కేసులో కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

# వేములవాడ వార్త

## వెంకన్న ఆశీస్సులతో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ ప్రభాతవార్త:



తిరుమల వెంకన్న ఆశీస్సులతో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వెంకటేశ్వర స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు రైతులకు రుణమాఫీ గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నామని మాట్లాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు మంత్రుల లేఖలకు ఎలాంటి దర్శనాలు కల్పించారు తెలంగాణ భక్తులకు కూడా అదే విధంగా దర్శనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

## వేములవాడలో ఘనంగా హోలీ వేడుకలు

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ సంబరాలు చేసుకున్నారు బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ ల నాయకులు కార్యకర్తలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.హోలీ పండుగ సందర్భంగా యువతీ యువకులు రంగులతో ముంచెత్తారు. యువతీ యువకులు రంగులు జల్లుకుంటూ సంబరంగా వేడుకలు చేసుకున్నా రు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు. యువత రంగులు జల్లుకుని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విద్యార్థుల రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు.

## మృతుని కుటుంబానికి దుబాయ్ సంఘం ఆర్థిక సహాయం

చందుర్తి మార్చి 14 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అసని పర్తి దేవయ్య అనారోగ్యంతో ఐదు రోజుల క్రితం మరణించగా మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ, దుబాయ్ సంఘం గమనించి బాధిత కుటుం బానికి 10,200 నగదును అలాగే 50 కిలోల బియ్యాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై అంజయ్య గ్రామ నాయకులు మాదం బాబు, గంగాధర్, లోకోజు సతీష్, సుధాకర్, ఈసరి శ్రీనివాస్, కోన నర్సయ్య, మాదం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం లో శుక్రవారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణం భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు గురువారం రాత్రి శోభాయానంగా శివపార్వతులు విగ్రహాలను పల్లకిలో రాత్రి పది గంటల నుండి గ్రామ పురవీధుల గుండా ఊరేగించుకుంటూ చిరుతభజనలు భక్తుల కోలాటాలు శివనామ స్పర్శ ంతో స్మరించుకుంటూ ఘన ంగా ఊరేగించారు గురువారం రాత్రి 12 గంటలకు మున్సిపాలిటీ కారా ్యలయం వద్ద కాముని మంటలను శివపార్వతుల విగ్రహ ాలతో దాటుకుంటూ తెల్లవారుజామున ఆలయ ప్రాంగణంలోకి శివపార్వతులను తీసుకొని వచ్చారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపంలో గ్రామ పుర ప్రముఖులు పెద్దలు ప్రత్యేకమైన జంటలు కుటుంబ సమేతంగా శివపార్వతుల కళ్యాణానికి పుస్తె మట్టలు తలంబ్రాలు అక్షింతలు పసుపు కుంకుమలతో పూలతో శివపార్వతుల కళ్యాణాన్ని పూజారి పారునంది లక్ష్మణ పంతులు



హరిబాబు రాజ లింగం ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా కళ్యాణాన్ని జరిపించారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగోని రామచంద్ర గౌడ్ మంజుల దంపతులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు భక్తులు ప్రముఖ వ్యాపారవేత్తలు బుస శ్రీను మాజీ కోఆప్షన్ సభ్యులు గనగాని నరసింహా మెట్టు మంగేష్ గణేషు సోమ వెంకన్న మిట్టపెల్లి నాగేష్ బయ్యాని రాజు బుస రవి దేవస్థాన కమిటీ కార్యవర్గం బయ్యాని రాజు బుర్ర యాదయ్య కోల శ్రీను మోరిగాల శీను మొరిగాల రాజయ్య కోమటి మచ్చగిరి పట్టూరి అంజయ్య బీసీ యాదగిరి మొరిగల శీను లోడే యాదగిరి పుర ప్రముఖులు భక్తులు అశేష భక్తజనంతో ఆలయ చుట్టూ ప్రదక్షిణ అనంతరం శివ పార్వతులు ఆలయంలో ప్రవేశింపజేశారు

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి రూరల్ మార్చి 14 ప్రభాతవార్త

:క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షము శిశిర ఋతువు పౌర్ణమి , శుక్రవారము కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వేకువ జామున సుప్రభాత సేవతో ప్రారంభమై స్వామి.వారికి నిత్యారాధన వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించి జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించి స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి



ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన నిర్వహించారు. అన్నప్రసాద వితరణలో భాగంగా శుక్రవారం సుమారు 3 వేలకు పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

అడ్డగూడూరు, మార్చి 14 ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మనాయికుంఎక్స్ రోడ్ నుండి రోడ్డు గట్టుసింగారం, ధర్మారం, కోటమర్తి గ్రామాల మీదగా చిర్రగూడూరు స్టేజి వద్ద తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి కలుపుతూ 9కిలోమీటర్ల మేరకు రూ.9కోట్ల సిఆర్ఆర్ నిధులతో మంజూరైన బీటీ రోడ్డును శుక్రవారం మనాయికుంట వద్ద ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమయ్య, పాశం సత్యనారాయణ, మంటిపల్లి గంగయ్య,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుని మాతృవియోగం

మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త



మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ మధుసూదన్ యాదవ్ తల్లి గూడ యాదమ్మ శుక్రవారం అనారోగ్య కారణంగా మరణించారు విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంబిజెపి. యాదాద్రి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పోచం సోమయ్య కూరాకుల వెంకన్న మోత్కూరు మండల ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేశం మండల నాయకులు పైళ్ల సతీష్ పనకబండ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబొగుల వెంకటేష్ దత్తప్పగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపులా మల్లేశ్ బత్తిని సతీష్ నర్సింగ్ మహేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు

# సాయి కృష్ణ పరీక్ష రాస్తే విజయమే

మోత్కూర్ మార్చి 14 ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సాయి కృష్ణారెడ్డి రాష్ట్ర 11వ ర్యాంకు సాధించి హౌరా అనిపించుకున్నారు శుక్రవారం విడుదలైన గ్రూప్ త్రీ పరీక్ష ఫలితాలలో సత్తా చాటి రాష్ట్రంలోనే 29వ ర్యాంకు సాధించి మనలను పొందాడు ఈ ఫలితంతో సాయి కృష్ణ గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ ఉద్యోగాలు సాధించినట్లు అయింది గ్రూప్ ఫోన్ లో 900 మార్కులకు గాను 446 మార్కులు సాధించినట్లు తెలుపుతూ ఏదో ఒక సర్వీస్ వచ్చే అవకాశం ఉన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు సాయి కృష్ణ రెడ్డి వరుస విజయాలు పట్ల తల్లిదండ్రులు స్థానికులు హర్ష వ్యక్తం చేశారు

# ఆనందోత్సవాలతో హోలీ సంబరాలు

ఆత్మకూరు(ఎం) మార్చి 14 ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాలలో హోలీ వేడుకలను యువత, మహిళలు చిన్న పెద్ద అందరూ కలిసి హోలీ వేడుకల సంబరాలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. శుక్రవారం హోలీ వేడుకలను పురస్కరించుకొని ఉదయం నుంచే ఉత్సాహంతో అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకొని వీధిలోకి వచ్చి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. చిన్నారులు, పెద్దలు రంగులు పూసుకుంటూ కేరింతలు కొడుతూ జోష్ లో మునిగితేలారు. పండగా సందర్భంగా పట్టణంలోని వ్యాపార సముదాయాలు మూసి ఉండడంతో ప్రధాన రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి.

# ఘనంగా ఆనందాల కేళీ హోళీ సంబరాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 14

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.కులమతాలకు అతీతంగా జరుపుకునే హోళీ పండుగ శాంతి సౌభ్రాతృత్వాలకు ప్రతీక అని నార్కట్‌పల్లి మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య అన్నారు.శుక్రవరాం పట్టణ కేంద్రంలో జరిగిన హోలీ సంబరాలలో ఆయన పాల్గొని పట్టణవాసులతో కలిసి రంగుల పండుగలను కన్నులపండుగగా జరుపుకున్నారు.మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు దూదిమెట్ల వెంకన్న, తెలుసూరి నర్సింహ్మ, చిలుక శ్రీను, బొబ్బలి మధు, జాల శివ,బోడ చంద్రశేఖర్, ముక్కిరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సప్తవర్ణాల శోభితంగా హోలీ వేడుకలు

మహాదేవపూర్, మార్చి 14, ప్రభాతవార్త:

మహాదేవపూర్, పలిమెల మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన రంగుల పండుగ హోలీని కులమతాలకు అతీతంగా ప్రేమ, ఐక్యత, సమానత భావంతో ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రామాలలోని ప్రజలు, అధికారులు, నాయకులు, యువకులు, మహిళలు, పిల్లలు, పెద్దలందరూ ఎంతో ఆనందంగా ఒకరికొకరు రకరకాల రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వీధులలో చిన్నపిల్లల కేరింతలు, నృత్యాలు చూపరులకు కనువిందు కలిగించాయి. అందరూ ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



# ఆనందోత్సవాలతో హోలీ సంబరాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల వ్యాప్తంగా చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలు, యువకులు, యువతులు రంగులు చల్లుకొని హోలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. వారం రోజులుగా పిల్లలు కొలలు ఆడుతూ రుంగుడు బిల్ల రూపాయి దండ అంటూ ఎన్నో ఏళ్ల కింది పాటలను పాడారు. గురువారం రాత్రి కొలాలను కాల్చి కాముని దహనం జరుపుకున్నారు. మహిళలు గుంపులుగా ఇంటింటికీ వెళ్లి ఆట చక్కన ,పాట చక్కన అంటూ దంపతులపై పాటలు పాడి వారు ఇచ్చే నజరానాలు అందుకున్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని పంటలు బాగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆలయాలలో పూజలు చేసిన అనంతరం రంగులు చల్లుకున్నారు. డీజే పాటలతో డాన్సులు చేస్తూ స్నేహితులు కుటుంబ సభ్యులతో ఒకరికి ఒకరు రంగులు పూసుకుని ఆనందంగా జరుపుకున్నారు. మండల కేంద్రానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, వెనుగుమట్లకు చెందిన మాజీ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు హోలీ సంబరాలలో పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ధర్మారంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం శుక్రవారం వాసవి క్లబ్, కిరాణ సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ, ఎ ఏం సి మార్కెట్ డైరెక్టర్ ఎలగందుల అశోక్, ధర్మపురి దేవస్థానం మాజీ ధర్మకర్త జైన రాజమోలి, కిరాణా సన్నఘ ప్రెసిడెంట్ జైన ఈశ్వర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, సెక్రటరీ గడ్డం శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కొల్లూరు కిషోర్, జొన్నల వంశీ, బిరెల్లి రామ్మోహన్, జైన కార్తీక్, రాచర్ల నాగరాజ్, మల్యాల శివ, బొద్దుకూరి సత్యనారాయణ, ఈన్గ ప్రసాద్, కటకం రాజు, శ్రీనివాస్ ,జైన ఆభి, యంసాని మధు, జైన చందు, జైన రాజు, ద్రాక్షపెల్లి సంతోష్, సిరిపురం సత్యం, ముక్త రమేష్, గౌడ శేఖర్, పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పునర్నిర్మాణానికి విరాళాలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడానికి మరియు ఆలయం ముందు ధ్వజస్తంభం పునర్నిర్మాణం చేయటానికి శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. రానున్న శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి గొల్లపల్లి మండల కేంద్రంలోని కుల సంఘాలు, యువకులు, గ్రామ పెద్దలతో శుక్రవారం రోజు ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించి సీతారాముల కళ్యాణం నిర్వహించడానికి గ్రామస్తుల నుండి సలహాలు స్వీకరించారు . ఈ సందర్భంగా ధ్వజస్తంభ పునర్నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య కోరగా గొల్లపల్లి మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డిదీప్తి, ముస్కు కొండల్ రెడ్డివిజయలక్ష్మి లు యాభై వేల నూట పదహారు రూపాయల చొప్పున ఆలయ ధర్మకర్త కు అందజేశారు. ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య మాట్లాడుతూ శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవానికి మరియు ధ్వజస్తంభ పునర్నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ తిరుణహరి సత్య సత్యనారాయణ చార్యులు ,మాజి ప్రజా ప్రతినిధులు ,ఆలయ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## దేవాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వేలాదిమంది భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకోవడంతో దేవాలయంలో శుక్రవారం భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం వేళలో భక్తులు స్థానిక పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం తో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వర్తకులు, వ్యాపారులు, ఇతర భక్తుల సహకారంతో స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఘనంగా హోలీ సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో చిన్న పెద్ద తేడా లేకుండా శుక్రవారం ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఉదయం నుండే మహిళలు చిన్నారులు యువకులు కలర్లు చేత పట్టుకొని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు కొందరు యువకులు గుడ్లు, టమాటలు నత్తిపై కొట్టుకుంటూ కలర్లు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకోసి సంబరాలు నిర్వహించుకున్నారుజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగులు సిబ్బంది చిన్నారులతో హోలీ సంబరాలలో పాల్గొన్నారు. అలాగే ఎస్పీ అశోక్ కుమార్ ఎస్పీ నూతన భవనంలో పోలీస్ సిబ్బంది సంబరాలను పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా పలువురు భక్తులు దేవాలయాలలో దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివ వీధి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు ఈ సందర్భంగా నృత్యాల మధ్య ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు., ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు వుటూరి నవీన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, శివ వీధి ఆర్య వైశ్య సంఘం ఆధ్యక్షులు కోటగిరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయభరోసా అమలు చేయాలి

హుజూర్‌నగర్ రూరల్, మార్చి14, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ జాబ్‌కార్డు నిబంధన లేకుండా అమలు చేయాలని తె వ్య కా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ కోరారు. మండలంలోని శ్రీనివాసపురం లో వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై శుక్రవారం ఇంటింటిసర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి రూ12 వేలు ఇస్తానని కాంగ్రెస్ నాయకులు మేనిఫెస్టో లో చెప్పి ఏడాది తరువాత పథకం అమలుచేయటానికి ఉపాధి హామీపని జాబుకార్డు రూల్ పెట్టడం సరికాదన్నారు. జాబుకార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే కొత్త జాబ్‌కార్డు లు ఇవ్వడం లేదని చెప్పారు . మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ 200 రోజులు పని దినాలు కల్పించి కనీస కూలి రూ 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాదబీమా సౌకర్యం, వ్యవసాయ కూలీలకు వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.

## గోపాలరావుపేటలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం

ధర్మారం ప్రభాతవార్త :



ధర్మారం మండలం గోపాలరావు పేట గ్రామంలో శుక్రవారం రోజున వేద పండితుల మంత్రోచ్చారణ చేస్తూ ఉండగా వెంకటేశ్వరుని కళ్యాణం చూడడానికి కన్నులు సరిపోలేదు, ఈ వార్షికోత్సవం భాగంగా స్వామివారి కి వివిధ పూజలు చేశారు, కళ్యాణం మొదలైంది, అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి 19వ వార్షిక కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని, కళ్యాణం తర్వాత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పాల్గొని స్వామివారి కృపా కాటాక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం ధర్మారం మండలం కి చెందిన నర్సింహులు పల్లె గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద వేయించిన కరెంట్ పోల్స్ ను పరిశీలించారు. దేవాలయం వద్ద కరెంట్ పోల్స్ వేయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.

## బస్సు నడపాలంటూ డయల్ యువర్ డిఎంలో వినతి

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకోలేకపోతున్నారని బస్సు సౌకర్యం కల్పించాలని డయల్ యువర్ ఆర్టీసీ డిఎం లో వెంగలాపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్ డి యం సునీత కు విన్నవించారు. లక్ష్మీపూర్, వెంగలాపూర్, నంది పల్లె, మల్లన్న పేట, శంకర్రావుపేట గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యం వివిధ అవసరాల నిమిత్తం జగిత్యాల కు వెళ్లే ప్రజలు, విద్యార్థులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత సంవత్సరం బస్సును ప్రారంబించారని కానీ పది రోజులకే నిలిపివేశారని డి యం కు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఉదయం ,సాయంత్రం వేళలో బస్సు సౌకర్యం కల్పించాలని డి ఏం కు విన్నవించినట్టు కిషన్ తెలిపారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు.

## ధర్మపురిలో హోలీ సంబరాలు



ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో హోలీ పండుగ సంబరాల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరోజు ముందుగానే చిన్నారులు, యువకులు, మహిళలు వివిధ రకాల రంగులు కొనుగోలు చేసారు. పండగ సందర్భంగా శుక్రవారం చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండగ సంబరాలు జరుపుకోగా, . చివరగా సదరు యువకులు గోదావరి నదికి వెళ్లి స్నానమాచరించారు.

# సస్పెన్షన్ వేసి జగదీష్ రెడ్డి గొంతు నొక్కడం సరికాదు

**- సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలి**

**- దావ వసంత సురేష్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, రేవంత్ చేతగానితనాన్ని ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్ చౌరస్తా వద్ద శుక్రవారం నాయకులతో కలిసి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ... అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా అడ్డుకునే యత్నం, అందులో భాగంగానే బీఆర్ఎస్ సభ్యుడిపై సస్పెన్షన్ అని అన్నారు.. పాలనలో వైఫల్యం హామీలు అమలు చేయలేని నిస్స హాయత.. ఎండుతున్న పం టలు.. నిత్యం అన్నదాతల బలవ న్మరణాలు.. ఏడాదిన్నర కూడా గడవకముందే ప్రభుత్వంపై తిరగ బడుతున్న ప్రజలు, ఉద్యోగులు. దీంతో తీవ్ర అసహనానికి గురైన రేవంత్‌రెడ్డి నోరు జారుతూ మాజీ సీఎం, ఉద్యమ నేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ సర్కారు తన మార్కు అటెన్షన్ డైవర్షన్ డ్రామాకు తెరతీసిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే అసెంబ్లీలో ప్రజా సమస్యలేవీ చర్చకు రాకుండా ఉండేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అంశాన్ని వివాదాస్పదం చేసిందనే ఆయనపై సస్పెన్షన్ వేశారు.ప్రశ్నించే గొంతై మాట్లాడుతున్న జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయగలరు కానీ నాలుగు కోట్ల ప్రజల గొంతును నొక్కగలర అని అన్నారు.జగదీష్ రెడ్డి సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు సందీప్ రావు మైపాల్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శీలం ప్రియాంక ప్రవీణ్, ఉదయశ్రీ ,మరం రాణి సాయి మండల అధ్యక్షులు ఆనందరావు, మల్లేష్, తేలు రాజు, తుమ్మ గంగాధర్ , సీనియర్ నాయకులు సాగి సత్యంరావు గంగారెడ్డి ప్రసాదు మాజీ ప్రజాప్రతినిధులు శ్రీధర్ బి ఎన్ గౌడ్ శంకర్ ఎల్ల రాజన్న శ్రీనివాస్ అంజన్న రిజ్వాన్ చింతల గంగాధర్ పవన్ యూత్ నాయకులు హరీష్ శాన్విత్ రావు ప్రతాప్ చరణ్ భగవాన్ మనోజ్ నవదీప్ భూమేష్ శరత్ రెడ్డి నాయకులు కార్యకర్తలు జగిత్యాల నియోజకవర్గం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో హోలీ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లాలో హోలీ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి..అందులో భాగంగా కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులు,కుటుంబ సభ్యులతో హోలీ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.అదేవిధంగా కరీంనగర్ ఎంపీ కార్యాలయం వద్ద హోలీ వేడుకల్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రజలు వారి ప్రాంతాల్లో హోలీ వేడుకలు నిర్వహించారు..

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ సంబరాలు

**జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్‌కు**

**హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగుల**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లత పలువురు ఉద్యోగ సంఘాల నాయకుల జిల్లా అధికారులతో ఘనంగాహోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు వేడుకల్లో కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉత్సవంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత , పలు యూనియన్ సంఘాల సభ్యులు, రెవెన్యూ ఎంప్లాయిస్ పాల్గొన్నారు వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దారు. రంగుల హోలీ సంబరాల్లో అందరూ భాగస్వాములై, పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధికారులు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు..

**జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:









జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోళీ వేడుకలు నిర్వహించడం జరిగింది. హోళీ సందర్భంగా ఎస్పి జిల్లా ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోళీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షి స్తున్నాము ఎస్పి గారు తెలిపారు.ఈ యొక్క వేడుకల్లో అదనపు ఎస్పి భీమ్ రావు, డీఎస్పీలు రఘు చందర్, రాములు, సిఐలు ఆరిఫ్ అలీ ఖాన్, రాం నరసింహారెడ్డి వేణుగోపాల్, సురేష్, కృష్ణారెడ్డి, రవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, మరియు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో న్యాయవాదుల హోలీ సంబరాలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో వేడుకలు రంగుల కేళి హోలీ ని వేములవాడ కోర్టు ఆవరణలో న్యాయవాదులంతా శుక్రవారం రంగుల రంగుల కలర్లను చల్లుకుంటూ ఘనంగా జరుపుకోవడం జరిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ హోలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదని, ఇది భారతీయ సంస్కృతిలో ఐక్యత, ఆనందాన్ని పెంచే పండుగ అని అన్నారు. హోలీ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికార్ శ్రీనివాస్, గుండ రవి, కటకం జనార్దన్, పిల్లి మధు,రేగుల రాజ్ కుమార్, సాగరం శ్రీధర్, గుజ్జే మనోహర్, భీమా మహేష్ బాబు,హరికృష్ణ, నాగేంద్ర బాబు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ,జిల్లా విద్యాధికారి కి హోలీ శుభాకాంక్షలు తెలియపరచిన తపస్ నాయకులు

**ఘనంగా తపస్ హోలీ సంబరాలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ గారికి జిల్లా విద్యాధికారి కే. రాము గారికి పట్టణంలోని పలువురు వైద్యులకు శుభాకాంక్షలు తెలియపరచి సంబరాలు జరిపారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ హోలీ జిల్లా ప్రజలందరిలో ఉపాధ్యాయ ఉద్యోగుల్లో ఆనందాలు నింపాలని అందరి జీవితాలు రంగులమయం కావాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నరేందర్ రావు రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గడ్డం మైపాల్ రెడ్డి జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా జిల్లా కేంద్రంలో హోలీ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ గీత మహేష్ కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు. పట్టణంలో చిన్నారులు, యువతీ యువకులు, రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు.



